ASBL LOFT
TS RERA: P02400006761

మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

జూలై, 2024 సంపుటి 14 , సంచిక 2

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

ASBL LOFT
TS RERA: P02400006761



# EVERYDAY LIVING MADE EASY

A NEIGHBOURHOOD EFFORTLESSLY CONNECTED WITH REST OF THE CITY

ASBL LOFT

STARTING AT
₹1.86 Cr

## Nearby Hospitals

- CONTINENTAL HOSPITAL
- OMEGA MULTI-SPECIALITY HOSPITAL
- LANDMARK HOSPITAL
- AND MANY MORE
- HIMAGIRI HOSPITAL




20+
IT Parks

8+
International Schools

11+
Entertainment Zones

5 mins from — ORR, ISB Road & Wipro Circle

10 mins from — Hitec City

15 mins from — Raidurg Metro Station

30 mins from — Airport

080 471 09111

https://asbl.in/loft

TS RERA: P02400006761


ASBL LOFT
TS RERA: P02400006761

మహా సిటీ
# నమస్తే NRI.నెట్
The Global Digital Telugu News Paper for NRI's
జూలై, 2024 సంపుటి 14 , సంచిక 2
www.namastenri.net
North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

ASBL LOFT
TS RERA: P02400006761



వివిధ దేశాల్లో ఘనంగా కూటమి విజయోత్సవాలు 11వ పేజీలో...



ఆస్ట్రియ మరియు రష్యాలో భారత ప్రధాని పర్యటన సక్సెస్..... 4వ పేజీలో...




టిటిఎ కన్వెన్షనకు భారీ ఏర్పాట్లు... 12వ పేజీలో...

టీ20 ప్రపంచకప్ మనదే... 16 వ పేజీలో...

# ఆస్ట్రియ మరియు రష్యాలో భారత ప్రధాని పర్యటన సక్సెస్



భారత ప్రధాని నరేంద్రమోదీ రష్యా పర్యటన విజయవంతమైంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ సందర్భంగా మోదీకి ప్రత్యేకంగా ఆతిథ్యమిచ్చారు. వీరిద్దరూ ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ప్రధానిగా మూడో సారి బాధ్యతలు చేపట్టిన మోదీ తొలిసారి రష్యాలో పర్యటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య పలు అంశాలపై చర్చలు జరిగాయి.

తన పర్యటనలో భాగంగా మోదీ మాస్కోలో భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. తాను ఒక్కడినే ఇక్కడికి రాలేదని.. 140 కోట్ల మంది ప్రేమను తీసుకొచ్చానని తెలిపారు. భారతదేశ మట్టి వాసనను మోసుకొచ్చినట్లు చెప్పారు. ఇటీవలే మూడోసారి ప్రధాన మంత్రిగా ప్రమాణం చేశానన్న మోదీ.. మూడు రెట్లు వేగంగా పనిచేయాలని అప్పుడే నిర్ణయించుకున్నట్లు చెప్పారు. భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలబెడతానని ఈ సందర్భంగా వాగ్దానం చేశారు. భారత్ ఘనత ప్రపంచం గుర్తించకతప్పని పరిస్థితి తెచ్చామని వ్యాఖ్యానించారు. 'ఏ దేశానికీ సాధ్యంకాని విధంగా చంద్రయాన్ ప్రయోగం చేపట్టి విజయం సాధించాం. చంద్రుని దక్షిణధ్రువంపై అడుగుపెట్టిన తొలి దేశంగా గుర్తింపు పొందాం. దేశం మారుతోందని ప్రపంచమంతా గుర్తిస్తోంది. విదేశాల్లో ఉంటున్న భారతీయులు దేశాన్ని చూసి గర్విస్తున్నారు. డిజిటల్ పేమెంట్లలో సరికొత్త రికార్డులను సృష్టించాం. స్టార్టప్‌ల్లో ప్రపంచంలోనే మూడో స్థానానికి చేరుకున్నాం. 2014లో వందల్లో ఉన్న స్టార్టప్‌లు నేడు లక్షల్లోకి చేరాయి. భారత్ రికార్డు స్థాయిలో పేటెంట్లను సాధిస్తోంది. ప్రపంచంలో అతిపెద్ద ఆరోగ్య బీమా వ్యవస్థ భారత్‌లో ఉంది. గత 10 ఏళ్లలో భారత్ సాధించిన అభివృద్ధి వేగాన్ని చూసి ప్రపంచం మొత్తం ఆశ్చర్యపోతోంది. జీ-20 సదస్సును విజయవంతంగా నిర్వహించాం. పదేళ్లలో 40 వేల కి.మీ. ఎయిర్‌పోర్ట్‌ల సంఖ్యను రెట్టింపు చేశాం. రైల్వే లైన్లను ఎలక్ట్రిఫికేషన్ చేశాం. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించాం. అభివృద్ధిలో 140 కోట్ల మంది ప్రజల భాగస్వామ్యం ఉంది. టీ20 వరల్డ్ కప్ గెలిచి దేశం సంబరాలు చేసుకుంది. భారత్ ఘనతను ప్రపంచం గుర్తించక తప్పని పరిస్థితికి తెచ్చాం. దేశంలోని ప్రతీ ఒక్కరిలో ఆత్మవిశ్వాసం నింపుతున్నాం. ఆత్మవిశ్వాసం భారత దేశానికి అతిపెద్ద ఆయుధం. మన ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే పటిష్ఠమైనది' ' అంటూ మోదీ చెప్పుకొచ్చారు. ఇటీవల టీమ్‌ఇండియా టీ20 వరల్డ్ కప్ గెలిచిన సందర్భాన్ని మీరు ఇక్కడ సెలబ్రేట్ చేసుకొని ఉంటారు. గెలుపు కోసం వారు పడిన ఆరాటం.. అందుకు సాగించిన ప్రయాణమే వారి విజయం వెనుక ఉన్న అసలు కథ. ఈ రోజుల్లో యువత చివరి క్షణం (చివరి బంతి) వరకు ఓటమిని అంగీకరించడం లేదు. అలా ముందుకుసాగే వారినే విజయం వరిస్తుంది అని రోహిత్ సేనను ప్రధాని కొనియాడారు. అలాగే మన ఇరు దేశాల సంబంధాలు బలోపేతం కావడంతో సినిమాలది కీలక పాత్ర అని చెప్పారు. ఈ సందర్భంగా అలనాటి ప్రముఖ నటులు రాజ్‌కపూర్, మిథున్ చక్రవర్తి ప్రస్తావన తీసుకొచ్చారు. వారి సినిమాలు రష్యాలో ప్రజాదరణ పొందాయని చెప్పారు. కాగా ఉక్రెయిన్-రష్యా యుద్ధం వేళ.. భారత విద్యార్థులు చిక్కుకుపోతే, వారిని కాపాడటంలో పుతిన్ సహకరించారని మోదీ గుర్తుచేశారు. ఈసందర్భంగా ఆయనతో పాటు రష్యా ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. "భారత్-రష్యా నమ్మకమైన మిత్రులు. పరస్పర విశ్వాసం, గౌరవం




ఆధారంగా ఈ స్నేహం కొనసాగుతోంది. రష్యాలో చలికాలంలో ఉష్ణోగ్రతలు ఎంత మైనస్‌లోకి పడిపోయినా సరే.. మన రెండు దేశాల మధ్య బంధం ఎప్పుడూ ప్లస్‌లోనే ఉంటుంది. అది మన స్నేహాన్ని ఆహ్లాదంగా ఉంచుతుంది. ఇప్పటివరకు నేను ఆరుసార్లు రష్యాలో పర్యటించాను. పుతిన్‌తో 17 సార్లు భేటీ అయ్యాను" అని తెలిపారు. ప్రతి భారతీయుడు దేశాన్ని మార్చేందుకు తీవ్రంగాశ్రమిస్తున్నాడు. భారతదేశ విజయాల గురించి ఎన్నారైలు గర్వంగా మాట్లాడు తున్నారని.. ఈ రోజు భారత్ చంద్రుని భాగంలోకి చంద్రయాన్ పంపింది. మరే ఇతర దేశం ఆ స్థాయికి చేరుకోలేదని గుర్తు చేశారు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను భారత్ కలిగి ఉందన్నారు. భారత్‌ను మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ



# బ్రిటన్ ప్రధానిగా కీర్ స్టార్మర్

యూకే నూతన ప్రధానిగా కీర్ స్టార్మర్ నియమితులయ్యారు. సార్వత్రిక ఎన్నికల్లో స్టార్మర్ నేతృత్వంలోని లేబర్ పార్టీ ఘన విజయం సాధించింది. భారత సంతతికి చెందిన రిషి సునాక్ సారథ్యంలోని అధికార కన్జర్వేటివ్ పార్టీ పరాజయం పాలయింది. దీంతో 14 ఏండ్ల ఆ పార్టీ పాలనకు తెరపడింది. ఇంగ్లండ్, స్కాట్లాండ్, వేల్స్, ఉత్తర ఐర్లాండ్‌లతో కూడిన యూకేలో పోలింగ్ జరుగ్గా, ఫలితాలు వెల్లడయ్యాయి. 650 మంది సభ్యులు ఉండే హౌస్ ఆఫ్ కామన్స్‌లో లేబర్ పార్టీ 412 స్థానాలను కైవసం చేసుకుంది. కన్జర్వేటివ్ పార్టీ కేవలం 121 స్థానాలకు మాత్రమే పరిమితమైంది. లిబరల్ డెమోక్రాట్లు 71 స్థానాల్లో విజయం సాధించగా, మిగతా పలు పార్టీలు సింగిల్ డిజిట్‌కు పరిమితమయ్యాయి. లేబర్ పార్టీ 33.7 శాతం ఓట్లను సాధించగా, కన్జర్వేటివ్ పార్టీ 23.7% ఓట్ షేర్ దక్కించుకొన్నది.

# కేంద్ర మంత్రివర్గంలో తెలుగు వారికి చోటు

## మంత్రులుగా బండి సంజయ్, కిషన్ రెడ్డి, కింజారపు రామ్మోహన్, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస వర్మ ప్రమాణ స్వీకారం



లోక్‌సభ ఎన్నికల్లో మెజారిటీ సీట్లను కైవసం చేసుకున్న ఎన్‌డిఏ కూటమి నాయకునిగా ఎన్నికైన నరేంద్రమోదీ, తన మంత్రివర్గంలో తెలుగువారికి చోటు ఇచ్చారు. ఐదుగురు కేంద్రమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రులుగా బండి సంజయ్, కిషన్ రెడ్డి, కింజారపు రామ్మోహన్, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస వర్మ ప్రమాణ స్వీకారం చేశారు. మోదీ 3.0 లో మొత్తంగా తనతోపాటు 72 మందితో కేంద్ర మంత్రివర్గాన్ని ఏర్పాటు చేశారు. 31 మంది కేబినెట్ హోదాలోను, 36 మంది సహాయ మంత్రులుగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఐదుగురు స్వతంత్ర హోదా (సహాయ మంత్రులు)లో ఆయా శాఖలకు మంత్రులుగా వ్యవహరించనున్నారు. గత కేబినెట్‌లో కీలక శాఖల బాధ్యతలు నిర్వర్తించిన బీజేపీ అగ్రనేతలు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ, జేపీ నడ్డా, జై శంకర్, ధర్మేంద్ర ప్రధాన్ తదితరులకు మరో అవకాశం లభించింది. అదేవిధంగా ఎంపీలుగా ఎన్నికైన కొందరు మాజీ ముఖ్యమంత్రులు కూడా మోదీ కేబినెట్‌లో చోటు దక్కించుకున్నారు. మొత్తంగా లోక్‌సభలో 240 ఎంపీల సంఖ్యాబలాన్ని కలిగిన బీజేపీ, కేబినెట్‌లోనూ ఎక్కువ బెర్తులు తనకే కేటాయించుకుంది. పదేళ్ల తర్వాత తొలిసారి సంకీర్ణ ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో, ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు తన కేబినెట్‌లో 11 బెర్తులను మోదీ కేటాయించడం జరిగింది. కొత్త కేబినెట్‌లో 27 మంది ఓబీసీలు, 11 మంది ఎస్సీలకు అవకాశం కల్పించగా, ఎస్టీ, మైనారిటీ సామాజిక వర్గాల నుంచి ఐదుగురు చొప్పున ప్రాతినిధ్యం దక్కింది. 2047 వికసిత్ భారత్ లక్ష్యంతో, నిర్దిష్ట అభివృద్ధి ప్రాజెక్టుల ఎజెండాను నిర్దేశించుకున్న మోదీ, అందుకు అనుగుణంగా అనుభవజ్ఞులైన వారికి మంత్రివర్గంలో చోటిచ్చినట్లు స్పష్టమవుతోంది. మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసినవారిలో 43 మంది మూడుసార్లు అంతకంటే ఎక్కువ సార్లు కేంద్ర మంత్రులుగా పనిచేసిన అనుభవం ఉన్నవారు. కాగా, మరో 23 మంది రాష్ట్రాల్లో మంత్రులుగా కీలక బాధ్యతలు నిర్వర్తించిన వారు కావడం విశేషం. మిగతావారు తొలిసారి కేబినెట్‌లో అవకాశం దక్కించుకున్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డాకు ఎట్టకేలకు మళ్లీ మంత్రివర్గంలో చోటు దక్కింది. 2014లో నరేంద్ర మోదీ తొలి కేబినెట్‌లో జేపీ నడ్డా వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేశారు. 2019 వరకు అదే పదవిలో కొనసాగారు. 2020 లో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా అమిత్ షా స్థానంలో బాధ్యతలు చేపట్టారు. ఇప్పుడు మరోసారి నడ్డాను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. బీజేపీ జాతీయ అధ్యక్ష పదవికి కొత్తవారు రానున్నారని ఈ పరిణామంతో స్పష్టమైంది. కేంద్ర మంత్రివర్గంలో 24 రాష్ట్రాలకు ప్రాతినిధ్యం దక్కింది. గోవా, అరుణాచల్ వంటి చిన్న రాష్ట్రాలను మినహాయిస్తే నలుగురు, అంతకంటే ఎక్కువ మంది లోక్‌సభ సభ్యులున్న ప్రతి రాష్ట్రం నుంచీ కనీసం ఒక్కరికి మంత్రివర్గంలో స్థానం లభించింది.

ఈ కార్యక్రమానికి విదేశీ నాయకులతోపాటు దేశీయ ప్రముఖులు పలువురు హాజరయ్యారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరయ్యారు. ఈ వేడుకలో ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్కడ్, సుప్రీం సీజే డీవై చంద్రచూడ్, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్, జేడీయూ అధినేత నితీశ్ కుమార్, ఎన్సీపీ నేత అజిత్ పవార్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ, సినీ నటులు షారుక్ ఖాన్, రజనీకాంత్‌తోపాటు బీజేపీ అగ్రనేతలు మురళీ మనోహర్ జోషి, కర్ణాటక మాజీ సీఎం యెడియూరప్ప, గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ, ఆధ్యాత్మిక వేత్త, చినజీయర్ స్వామి, పలు పీఠాలకు చెందిన అధిపతులు తరలివచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కొత్త మంత్రివర్గంలో ఆరుగురు మాజీ ముఖ్యమంత్రులకు చోటు దక్కింది. 2.0 మంత్రివర్గంలోని 19 మంతి కేబినెట్ మంత్రులతో సహా మొత్తం 34 మంది తిరిగి చోటు దక్కించుకున్నారు. వీరిలో తమిళనాడుకు చెందిన ఎల్ మురుగన్‌కు లోక్‌సభ ఎన్నికల్లో ఓడినా చాన్స్ దక్కడం విశేషం. ఆయన రాజ్యసభ సభ్యునిగా ఉన్నారు. కొత్త మంత్రుల్లో ప్రతి ఆరుగురిలో ఒకరు చొప్పున 12 మంది రాజ్యసభ సభ్యులున్నారు. 58 మంది లోక్‌సభ సభ్యులు కాగా రవ్‌నీత్‌సింగ్ బిట్టూ, జార్జి కురియన్ ఏ సభలోనూ సభ్యులు కారు. వారు ఆర్నెల్లలోగా పార్లమెంటు సభ్యులుగా ఎన్నికవాల్సి ఉంటుంది.

ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలకు నూతన మంత్రివర్గంలో సముచిత స్థానం దక్కింది. తాజా మాజీ మంత్రివర్గంలో వాటికి ఒక్క కేబినెట్ హోదా, స్వతంత్ర హోదా మంత్రి పదవి కూడా లేదు. ఈసారి మాత్రం కుమారస్వామి (జేడీఎస్), మాంఝి (హెచ్ఏఎల్), లలన్‌సింగ్ (జేడీయూ), రామ్మోహన్ నాయుడు (టీడీపీ), చిరాగ్ పాస్వాన్ (ఎల్జేపీ-ఆర్‌వీ) రూపంలో ఏకంగా ఐదు కేబినెట్ హోదా బెర్తులు దక్కాయి! ప్రతాప్‌రావ్ జాదవ్ (శివసేన), జయంత్ చౌదరి (ఆరెల్డీ)లకు స్వతంత్ర హోదా కూడిన పదవులు లభించాయి. 2.0 మంత్రివర్గంలో సహాయ మంత్రులైన అనుప్రియా పటేల్ (అప్నాదళ్-యూపీ), రామ్‌దాస్ అథవాలె (ఆర్‌పీఐఏ-మహారాష్ట్ర)లకు మళ్లీ చాన్సిచ్చారు. వారితో పాటు రామ్‌నాథ్ ఠాకూర్ (జేడీయూ), పెమ్మసాని చంద్రశేఖర్ (టీడీపీ)లకు సహాయ మంత్రి పదవులు దక్కాయి.

# చంద్రబాబు వ్యూహం ఫలించింది...



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు దేశాన్ని సంభ్రమాశ్చర్యాలకు గురిచేశాయి. ఏమాత్రం అంచనాలకు అందని ఫలితాలు ఇవి. అధికారంలో ఉన్న వైసీపీ ఏమాత్రం జీర్ణించుకోలేని నెంబర్స్ ఇవి. కూటమి పార్టీలు కూడా గెలుస్తాం అనే ధీమాతో ఉన్నాయి కానీ ఈ స్థాయిలో విజయం దక్కుతుందని మాత్రం కలగనలేదు. చంద్రబాబు రాజకీయ అనుభవం, ఎప్పటికప్పుడు తను తీసుకున్న నిర్ణయాలు ఈరోజు టీడీపీని మరోసారి విజయతీరాలకు చేర్చాయి. చంద్రబాబును మరోసారి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోపెట్టాయి. చంద్రబాబు అపర చాణక్యుడిగా పేరొందారు. గతంలో తెలుగుదేశం పార్టీ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఎన్నోసార్లు ఆ పార్టీని గట్టెక్కించారు. తర్వాత జాతీయ రాజకీయాల్లో కూడా తనదైన వ్యూహాలతో చక్రం తిప్పారు. నేషనల్ ఫ్రంట్ హయాంలో చంద్రబాబు హవా ఓ రేంజ్ లో ఉండేది. వాజ్ పేయి ప్రభుత్వంలో చంద్రబాబు కీలక పాత్రధారి. అయితే 2019 తర్వాత చంద్రబాబు హవా తగ్గుతూ వచ్చింది. దారుణంగా పరాభవం చెందింది టీడీపీ. ఈ ఓటమి టీడీపీ శ్రేణులను నివ్వెరపరిచింది. అయినా పట్టువదలకుండా పోరాడారు. ఎన్నో కేసులు, అవమానాలు ఎదురైనా ఎదురొడ్డి నిలిచారు. అందుకే ఈరోజు ఆంధ్రప్రదేశ్ ప్రజలు టీడీపీని మరోసారి అక్కున చేర్చుకున్నారు. ఏపీలో టీడీపీకి గెలుపు అనివార్యం. పార్టీని బతికించుకోవాల్సింటే తప్పక గెలవాల్సిన పరిస్థితి. లోకేశ్ వ్యూహాలు 2019లో బెడిసి కొట్టాయి. ఈ దఫా కూడా ఓడిపోతే పార్టీ మనుగడ కష్టం. అందుకే చావోరేవో అన్నట్టు తలపడింది టీడీపీ. జనసేనను కలుపుకుపోయింది. తద్వారా బీజేపీని కూడా లాగగలిగింది. మూకుమ్మడిగా జరిపిన పోరులో కూటమి ఘనవిజయం సాధించింది. ఈ స్థాయిలో విజయాన్ని దేశం కూడా ఊహించలేదు. కూటమి పార్టీల్లో బీజేపీ తర్వాత అత్యధిక సీట్లు దక్కించుకున్నది టీడీపీయే. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వంలో చంద్రబాబుకు కీలకపాత్ర లభించింది.

# మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:14 July: 2024 Issue:2



Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna
M Venkat Rao

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44


# ప్రచారంలో.. ప్రభుత్వంలో కీలకంగా మారిన పవన్ కళ్యాణ్

ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయకేతనం ఎగురవేసింది. ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం, బిజెపిని కలుపుకుని విజయాన్ని సాధించడంలో పవన్ కళ్యాణ్ కీలకపాత్ర పోషించారు. పిఠాపురం నుంచి భారీ మెజార్టీతో గెలుపొందిన జనసేనాని పవన్ కళ్యాణ్‌ను చంద్రబాబు డిప్యూటీసిఎంగా నియమించారు. తాను డిప్యూటీ ముఖ్యమంత్రి అయినప్పటికీ ఎక్కడా ఆయన దర్పం ప్రదర్శించడం లేదు. అనవసర ఖర్చులు చేయడం లేదు. ప్రజలతో మమేకం అవుతున్నారు. తన వద్దకు వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించడానికి ఆయన తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. మిస్సింగ్ అయిన ఒక యువతిని తొమ్మిది రోజుల్లో తెప్పించారంటే పవన్ కళ్యాణ్ ఏ మేరకు తాను పనిలోకి దిగారో అర్థం చేసుకోవచ్చు. అంతే కాదు. అధికారులపై ఎవరూ దుర్భాషలాడవద్దని చెప్పడం కూడా ఆయన పరిణితికి అద్దంపడుతుంది. అధికారులంటే మనం చెప్పింది చేసినట్లు చేసేవాళ్లని, అధికారులను దూషిస్తే పార్టీ పరంగా చర్యలను కూడా తీసుకుంటానని జనసేన ఎమ్మెల్యేలను, పార్టీ నేతలకు కూడా పిఠాపుం వేదికగా వార్నింగ్ ఇచ్చారంటే ఆయనలో వచ్చిన మార్పునకు ఇంతకంటే మరే ఉదాహరణ అవసరం లేదు. ఎమ్మెల్యేలాగ ప్రమాణ స్వీకారం చేసిన సమయంలో చేసిన పవన్ ప్రసంగాలు, ఫొటోలు సోషల్ మీడియాలో ఇంకా వైరల్ అవుతూనే ఉన్నాయి. దీంతో పవన్ కళ్యాణ్ ఎక్స్ ఖాతా భారత్‌లో మోస్ట్ పాపులర్ పొలిటికల్ అకౌంట్స్‌లో అగ్రస్థానంలో నిలిచింది. తాను చేయదలచుకున్నది, చేసేది మాత్రమే ప్రజలకు చెబుతున్నారు. ఆర్థిక పరిస్థితి సహకరిస్తే తాను మంత్రిగా మరింత బాగా పనిచేస్తానని ప్రజలకు నచ్చచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. తనకు కేటాయించిన





శాఖలపై క్రమంగా అవగాహన పెంచుకుంటున్న పవన్ కళ్యాణ్ పూర్తిగా గ్రామాభివృద్ధిపై దృష్టి పెట్టాలని భావిస్తున్నారు.

సినిమాలకు కూడా మూడు నెలల పాటు దూరంగా ఉంటానని, ఇప్పటి వరకూ అంగీకరించిన సినిమాలకు మూడు నెలల తర్వాత మాత్రమే డేట్స్ కొన్ని రోజులు కేటాయిస్తానని చెప్పుకొచ్చారంటే ఆయన పూర్తిగా బలపడే ప్రయత్నంలో ఉన్నారు. పార్టీకి సుదీర్ఘ భవిష్యత్ ను అందించడానికి ఆయన వ్యూహాత్మకంగానే అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తుంది. మొన్నటి ఎన్నికల్లో సక్సెస్ అయిన పవన్ స్ట్రాటజీ ఈ వ్యూహం కూడా వర్క్ అవుట్ అవుతుందని జనసేన నేతలు ఆశిస్తున్నారు. పిఠాపురంలో మూడు ఎకరాలు కొన్నానని లంచాలు తీసుకోకుండా ప్రజల అభ్యున్నతికి పాటుపడతానని పవన్ తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తానని మీ ముందు ప్రమాణం చేస్తున్నానని అన్నారు. గతంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పవన్ కళ్యాణ్ పిఠాపురంలో ఉండడు, హైదరాబాద్‌లో ఉంటాడని ప్రచారం చేశారు. అందుకే పిఠాపురంలో మూడు ఎకరాలు కొన్నానని, రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. ఉద్యోగాలు లేవని, నీళ్లు రాలేదని ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. తాగు, సాగునీరు, విద్య, వైద్యం, రోడ్లు ఉపాధి అవకాశాలు వంటి హామీలన్నీ గుర్తున్నాయని అవన్నీ నెరవేర్చుతానని హామీ ఇచ్చారు. ఆర్థికంగా లోటు ఉన్న రాష్ట్రాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలని చంద్రబాబుతో కలిసి ఆలోచిస్తున్నట్లు తెలిపారు. అంతా సీఎం సీఎం అంటున్నారు కాని అమ్మవారు నన్ను డిప్యూటీ సీఎంని చేశారని అన్నారు. పిఠాపురం ప్రజల విజ్ఞప్తులను తీసుకోవడానికి ప్రత్యేకంగా సిబ్బందిని నియమించానని ఏ వినతులైనా వారు స్వీకరిస్తారని తెలిపారు. ఉపాధి, వైద్యం, శాంతిభద్రతల సమస్యలను వెంటనే పరిష్కరిస్తారని అన్నారు. పదవి ఉన్నా లేకున్నా నాలో ఎలాంటి మార్పు ఉండదని ఈ అయిదేళ్లలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని పవన్ కళ్యాణ్ పేర్కొంటున్నారు.







Awarded As
REAL ESTATE THOUGHT LEADER 2023
TIMES BUSINESS AWARDS HYDERABAD
MAYFAIR SUNRISE ™
TS RERA No: P01100005727
Lr.No. 057119/SKP/LT/U6/HMDA/01102022
Awarded As
BEST LUXURY VILLAS (ONGOING)
TIMES BUSINESS AWARDS HYDERABAD
INVEST SMART, INVEST GREEN.
It's time to elevate your portfolio.
KOLLUR, VELIMELA
63 Acres Project Area
558 Luxury Villas
4 & 5 BHK Villa
G+2 Floors
1 Lakh SQ.FT. Clubhouse
Know More:
+91 7026 300 400
greenmarkdevelopers.com
A Project by
GREENMARK DEVELOPERS
Scan here for Mayfair Sunrise Location



# ఎపిలో కొత్త మంత్రులు... బాధ్యతల స్వీకరణ

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో ఘనవిజయం సాధించడంతో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి విజయం సాధించిన సంగతి తెలిసిందే. దీంతో ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. ఈ సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఆయంతోపాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్, నారా లోకేష్ లు మంత్రులుగా ప్రమాణం చేశారు. చంద్రబాబుతో పాటు మరో 24మంది చేత గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించారు. అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్రమంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జ్ జస్టిస్ ఎన్వీ రమణ, చిరంజీవి, రజనీకాంత్ దంపతులతోపాటు రాంచరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్త కేబినెట్ లో జనసేన నుంచి ముగ్గురికి మంత్రిపదవులు దక్కగా.. బీజేపీ నుంచి ఒకరిని మంత్రిపదవి వరించింది. ఇందులో భాగంగా.. జనసేన నుంచి పవన్ కల్యాణ్ తో పాటు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ లకు అవకాశం దక్కింది. ఇక బీజేపీ విషయానికొస్తే... ఆ పార్టీ నుంచి సత్యకుమార్ యాదవ్ కు ఛాన్స్ దక్కింది. ఈ క్రమంలోనే ప్రమాణస్వీకారం చేసిన వారిలో 17 మంది కొత్తవారే కావడం గమనార్హం. ఏపీ నూతన ముఖ్యమంత్రి చంద్రబాబు కేబినెట్‌లో ముగ్గురు మహిళా నాయకులు మంత్రి పదవులు దక్కించుకున్నారు. ముగ్గురూ కూడా.. ఒక్కొక్కరు ఒక్కొక్క సామాజిక వర్గానికి చెందిన వారు కావడం గమనార్హం. ఒకరు ఎస్సీ, మరొకరు ఎస్టీ, ఇంకోకరు బీసీ కావడం విశేషం. అంతేకాదు.. ఈ ముగ్గురు మహిళా నూతన మంత్రులు కూడా వైసీపీకి చెందిన మంత్రులను ఓడించి.. మంత్రి పదవులు దక్కించుకున్నారు. ఇది మరో రికార్డు. అనిత వంగలపూడి. పాయకరావుపేట ఎస్సీ నియోజకవర్గం నుంచి విజయం దక్కించుకున్నారు. 2012లో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఉన్న అనిత రాజకీయాల్లోకి వచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు దృష్టిలో పడ్డారు. దీంతో 2014లో పాయకరావుపేట టికెట్ ఇచ్చారు. అప్పట్లో ఆమె విజయం దక్కించుకున్నారు. 2019లో నియోజకవర్గం మార్చడంతో కొవ్వూరు నుంచి ఓడిపోయారు. 2024లో పాయకరావుపేట నుంచి గెలిచారు. వైసీపీ నేత కంబాల జోగులును ఓడించి.. మంత్రి పీఠం దక్కించు కున్నారు. గుమ్మడి సంధ్యారాణి. విజయనగరం జిల్లాలోని సాలూరు నియోజకవర్గం నుంచి విజయం దక్కించు కున్నారు. టీడీపీలో సీనియర్ నాయకురాలైన ఆమె.. ఎమ్మెల్సీగా ఉన్నారు. తాజా ఎన్నికల్లో విజయం సాధించి మంత్రి అయ్యారు. వైసీపీకి చెందిన మాజీ డిప్యూటీ సీఎం రాజన్న దొరపై 13వేల ఓట్ల మెజారిటీతో సంధ్యారాణి విజయం దక్కించుకున్నారు.

ఎస్.సవిత. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పెనుకొండ నియోజకవర్గం నుంచి విజయం సాధించిన BC కురుబ సామాజిక వర్గానికి చెందిన నాయకురాలు. తొలిసారి ఆమె పోటీ చేసినా విజయం అందుకున్నారు. పెనుకొండలో వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి ఉష శ్రీ చరణ్‌ను ఓడించారు. ఇలా ముగ్గురు మహిళా మంత్రులకు ప్రత్యేకత ఉండడం గమనార్హం.

**మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన వారి జాబితా :**

- పవన్ కల్యాణ్ (పిఠాపురం)
- నారా లోకేష్ (మంగళగిరి)
- అచ్చెన్నాయుడు (టెక్కలి)
- నాదెండ్ల మనోహర్ (తెనాలి)
- సత్యకుమార్ (ధర్మవరం)
- కొల్లు రవీంద్ర (మచిలీపట్నం)
- వంగలపూడి అనిత (పాయకరావుపేట)
- నిమ్మల రామానాయుడు (పాలకొల్లు)
- పొంగూరు నారాయణ (నెల్లూరు సిటీ)
- ఎన్.ఎం.డీ ఫరూక్ (నంద్యాల)
- పయ్యావుల కేశవ్ (ఉరవకొండ)
- ఆనం రామనారాయణరెడ్డి (ఆత్మకూరు)
- అనగాని సత్యప్రసాద్ (రేపల్లె)
- కొలుసు పార్థసారథి (నూజివీడు)
- గొట్టిపాటి రవికుమార్ (అద్దంకి)
- డోలాబాల వీరాంజయనేయ స్వామి (కొండపి)
- గుమ్మిడి సంధ్యారాణి (సాలూరు)
- బీసీ జనార్దన్ రెడ్డి (బనగాలపల్లి)
- కందుల దుర్గేష్ (నిడదవోలు)
- సవిత (పెనుకొండ)
- వాసంశెట్టి సుభాష్ (రామచంద్రపురం)
- టీజీ భరత్ (కర్నూలు సిటీ)
- మండపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి (రాయచోటి)
- కొండపల్లి శ్రీనివాస్ (గజపతినగరం)

# మంత్రులకు శాఖల కేటాయింపు

ఆంధ్రప్రదేశ్ అంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న శాఖల కేటాయింపు పూర్తయింది. చంద్రబాబు తన కేబినెట్లోకి 24 మందిని తీసుకున్నారు. ఇందులో జనసేనకు చెందిన ముగ్గురిని, బీజేపీ నుంచి ఒకరిని మంత్రివర్గంలో బాధ్యతలు అప్పగించారు. జనసేనాని పవన్ కల్యాణ్ కూడా కేబినెట్లో ఉండడంతో ముఖ్యమంత్రికి ఏమాత్రం తగ్గని స్థాయిలో అతనికి ప్రాధాన్యత ఇవ్వాల్సి వచ్చింది. దీంతో **పవన్ కల్యాణ్ కు డిప్యూటీ సీఎం** కట్టబెట్టారు చంద్రబాబు. అంతేకాక.. కీలక మైన ఐదు శాఖలను పవన్ కల్యాణ్‌కు కేటాయించారు. **పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, తాగునీటి సరఫరా, పర్యావరణం, అడవులు, సైన్స్ అండ్ టెక్నాలజీ** లాంటి ప్రధాన శాఖలను పవన్ కు అప్పగించారు. జనసేనకు చెందిన మరో కీలక నేత **నాదెండ్ల మనోహర్ కు ఆహార, పౌరసరఫరాల శాఖ** కేటాయించారు. మరో జనసేన మంత్రి **కందుల దుర్గేష్ కు పర్యాటకంతో పాటు సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ** శాఖలను ఇచ్చారు. బీజేపీ నుంచి మంత్రివర్గంలో స్థానం దక్కించుకున్న ఏకైక నేత **సత్యకుమార్ యాదవ్ కు ఆరోగ్యం, కుటుంబ సంక్షేమంతో పాటు వైద్య విద్యను** కేటాయించారు. ప్రధాన శాఖలను మిత్రపక్షాలకు ఇవ్వడం ద్వారా పొత్తు ధర్మాన్ని చంద్రబాబు గౌరవించినట్లయింది. తద్వారా మిత్రపక్షాల నుంచి అసంతృప్తులు లేకుండా చంద్రబాబు జాగ్రత్త పడ్డారు. ఇక టీడీపీకి మంత్రులకు కూడా మంచి శాఖలు దక్కాయి. అనుభవం, సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకుని శాఖలను కేటాయించినట్లు అర్థమవుతోంది. **నారా లోకేశ్ కు విద్యాశాఖతో పాటు ఐటీ, ఆర్టీజీ శాఖలు** దక్కాయి. కీలకమైన **హోంశాఖను పార్టీ ఫైర్ బ్రాండ్ వంగలపూడి అనిత**కు కట్టబెట్టారు. గత వైసీపీ ప్రభుత్వంలో కూడా హోంశాఖను మహిళలే నిర్వహించారు. ఇప్పుడు కూడా అది మహిళలకే దక్కింది. సీనియర్ నేత **అచ్చెన్నయాడుకు వ్యవసాయం, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక శాఖలు** దక్కాయి. **కొల్లు రవీంద్రకు గనులు, జియాలజీ, ఎక్సైజ్, పొంగూరు నారాయణకు గతంలో నిర్వహించిన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖలే** కట్టబెట్టారు.

సీనియర్ నేత **నిమ్మల రామానాయుడుకు కీలకమైన జలవనరుల అభివృద్ధి, ఎన్ఎండీ ఫరూక్ కు మైనార్టీ సంక్షేమంతో పాటు న్యాయశాఖ, ఆనం రామనారాయణరెడ్డికి దేవదాయ శాఖ, పయ్యావుల కేశవ్ కు ఆర్థికం, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, అసెంబ్లీ వ్యవహారాలు** కేటాయించారు. **అనగాని సత్యప్రసాద్ కు రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, కొలుసు పార్థసారథికి గృహనిర్మాణం, సమాచార శాఖ.. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామికి సాంఘిక సంక్షేమం, సచివాలయం, గ్రామ వాలంటీర్ల వ్యవహారాల శాఖ, గొట్టిపాటి రవికుమార్ కు విద్యుత్ శాఖ, గుమ్మడి సంధ్యారాణికి మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమం, బీసీ జనార్ధన్ రెడ్డికి రోడ్లు, భవనాలు, మౌలిక వసతులు, పెట్టుబడులు, టీజీ భరత్ కు పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి, ఎస్.సవితకు బీసీ సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత శాఖలు, వాసంశెట్టి సుభాష్ కు కార్మిక, పరిశ్రమలు, బీమా, వైద్య సేవలు, కొండపల్లి శ్రీనివాస్‌కు ఎంఎస్ ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ ఐ వ్యవహారాలు, మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డికి రవాణా, యువజన, క్రీడల శాఖ** దక్కాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు సాధారణ పరిపాలన, శాంతిభద్రతల శాఖలతో పాటు మంత్రులకు కేటాయించని ఇతర శాఖలను తన వద్దే ఉంచుకున్నారు. మొత్తంగా శాఖల కేటాయింపులో చంద్రబాబు అనేక జాగ్రత్తలు తీసుకున్నట్టు అర్థమవుతోంది.


From the House of RADHEY Group
HYDERABAD'S FIRST
KID-VENTURE HOMES
RADHEY
skye
2, 3 & 3.5 BHKs
With 1,50,000 Sft Stilt - Amenities
10 Acres
7 Towers
1419 Units
1325 to 2610 Sft
9513 08 08 08
WHERE THE
LUXURIOUS MELODY OF
LIFE BEGINS
RAAGA
4 & 5 BHK Signature Villas
With 50,000 Sft Luxurious Clubhouse
28 Acres
292 Villas
220-800 Sqyds
3756 to 6500 Sft
9100 76 76 76
RADHEY GROUP
BUILT ON TRUST
Email: info@radheyconstructions.com
Office Address: Radhey Constructions India Pvt Ltd
Building No. 29, Jayabheri Pine Valley, Near Care Hospital,
Gachibowli, Hyderabad, Telangana 500032.
VELIMELA, KOLLUR

# తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీ . . .కీలక నిర్ణయాలు ఇవే



హైదరాబాద్‌లోని ప్రజా భవన్ లో జరిగిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ముగిసింది. ఈ సమావేశం దాదాపు రెండు గంటల పాటు సాగింది. ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలతో పాటు ఇరు రాష్ట్రాల నుంచి ముగ్గురు చొప్పున మంత్రులు, ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు. సాయంత్రం 6.10 గంటలకు ప్రారంభమైన సమావేశం 7.45 నిమిషాలకు ముగిసింది. సమావేశం 1.45 నిమిషాల పాటు సాగింది. ముఖ్యమంత్రుల సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇరు రాష్ట్రాల మధ్య సమస్యల పరిష్కారం కోసం రెండు కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇరు రాష్ట్రాలకు చెందిన మంత్రులతో ఒక కమిటీని, అధికారులతో మరో కమిటీని వేయాలని నిర్ణయించారు. రెండు దశల్లో పరిష్కారం కాని సమస్యలకు ముఖ్యమంత్రుల స్థాయిలో చర్చలు జరిపి పరిష్కరించుకోవాలని నిర్ణయించారు. రెండు రాష్ట్రాల మధ్య సామరస్యపూర్వకంగా చర్చ సాగింది. ఈ సమావేశానికి తెలంగాణ నుంచి సీఎంతోపాటు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, ఐటీ, పరిశ్రమలశాఖ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, హర్కర వేణుగోపాలరావు, సీఎస్ శాంతికుమారి, మరో ఇద్దరు సీనియర్ అధికారులు హాజరయ్యారు. ఏపీ నుంచి సీఎం చంద్రబాబుతోపాటు రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రోడ్లు భవనాలశాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, టూరిజం మంత్రి కందుల దుర్గేశ్, సీఎస్ నీరబ్‌కుమార్, మరో ఇద్దరు సీనియర్ అధికారులు కార్తికేయ మిశ్రా, రవిచంద్ర పాల్గొన్నారు.



# "శ్రీ సాంస్కృతిక కళాసారథి- సింగపూర్" ఆధ్వర్యంలో అంతర్జాల వేదికగా "శ్రీకృష్ణ లీలావిభూతి - కురుక్షేత్ర సంగ్రామం"




"శ్రీ సాంస్కృతిక కళాసారథి- సింగపూర్" ఆధ్వర్యంలో పవిత్ర మతత్రయ ఏకాదశి పర్వదిన సందర్భంగా, అంతర్జాల మాధ్యమంగా ప్రత్యేక ప్రవచన కార్యక్రమము ఏర్పాటు చేశారు. పంచసహస్రావధాని అవధాన సమ్రాట్ డా మేడసాని మోహన్ గారు "శ్రీకృష్ణ లీలావిభూతి – కురుక్షేత్ర సంగ్రామం" అనే అంశంపై రెండు గంటలపాటు ప్రవచనాన్ని అందించారు. యోగిని ఏకాదశి మరియు మతత్రయ ఏకాదశి కలిసిన రోజు యొక్క విశిష్టతను వివరించి, ఏకాదశి వ్రతమహిమ గురించి తెలియజేశారు. అనంతరం కురుక్షేత్ర సంగ్రామం ముందు పాండవులు ఆచరించిన ఏకాదశి వ్రత కథను గూర్చి తెలియజేశారు. కురుక్షేత్ర సంగ్రామానికి ముందు జరిగిన రాయబార ఘట్టాలనుండి సంగ్రామ సమాప్తి వరకు జరిగిన సన్నివేశాలన్నింటినీ కళ్ళకు కట్టినట్లు వర్ణిస్తూ, తిక్కన భారతం లోని పద్యాలను ఉదహరిస్తూ, వాటిలోని సాహితీ విశిష్టతను తెలియజేస్తూ, శ్రీకృష్ణ పరమాత్మ యుద్ధాన్ని నడిపించిన తీరు అంతా అద్భుతంగా వివరించారు. తానే కర్త కర్మ క్రియ అయ్యి, ధర్మసంస్థాపన మూల లక్ష్యంగా యుద్ధ సారథ్యం చేయడంలో, వివిధ సందర్భాలలో కృష్ణ భగవానుడు ప్రదర్శించిన లీలల వెనక ఉద్దేశాలను చక్కగా వర్ణించి చెప్పడం అందరినీ ఆకట్టుకుంది.

శ్రీ సాంస్కృతిక కళాసారథి అధ్యక్షుడు కవుటూరు రత్నకుమార్ మాట్లాడుతూ "డా మేడసాని మోహన్ గారు ఎంతో అభిమానంగా తమ సంస్థను ప్రోత్సహించే సహృదయులని, గతంలో కూడా వారి ప్రవచనాలను సింగపూర్ తెలుగు ప్రజలు ఆదరించారని, మతత్రయ ఏకాదశి పర్వదిన సందర్భంగా వారు ఈ ప్రత్యేక ప్రవచనం అందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. సింగపూర్ నుండి కాకతీయ సాంస్కృతిక పరివారం అధ్యక్షులు పాతూరి రాంబాబు, తెలంగాణ కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధి కాసర్ల శ్రీనివాస్ ఆంధ్ర కళావేదిక ఖతార్ అధ్యక్షులు వెంకప్ప భాగవతుల, ప్రతినిధి సాహిత్య జ్యోత్స్న, యూఏఈ నుంచి దినేష్, బహరేన్ తెలుగు కళా సమితి అధ్యక్షులు జగదీష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సంస్థ ప్రధాన కార్యవర్గ సభ్యురాలు రాధిక మంగిపూడి సభను నిర్వహించగా, రాధాకృష్ణ గణేశ్న సాంకేతిక నిర్వహణలో యూట్యూబ్ మరియు ఫేస్బుక్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రత్యక్ష ప్రసారం చేయగా, వెయ్యికి మంది పైగా ఈ కార్యక్రమాన్ని ఆన్లైన్ చూసారు అని నిర్వాహకులు తెలియచేసారు.

## పోలండ్ టెన్నిస్‌లో ప్రతిభ చూపించిన అనూష... తానా నాయకుల అభినందనలు




పోలండ్‌లో జరిగిన 17వ పోలండ్ కప్ ఇంటర్నేషనల్ సాఫ్ట్ టెన్నిస్ టోర్నమెంట్‌లో తానా స్పాన్సర్ చేసిన క్రీడాకారిణి అనూష నేలకుడిటి 3 ఈవెంట్స్‌లలోనూ విజయం సాధించి మెడల్స్‌ను అందుకుంది. సింగిల్స్ పోటీల్లో బ్రాంజ్ మెడల్‌ను, డబుల్స్‌లో బ్రాంజ్ మెడల్‌ను, మిక్స్‌డ్ డబుల్స్‌లో కూడా బ్రాంజ్ మెడల్‌ను అందుకుని తన సత్తాను ప్రదర్శించింది. జూలై 5 నుంచి 7వ తేదీ వరకు ఈ పోటీలు పోలండ్‌లో జరిగాయి. తానా స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ నాగ పంచుమర్తి ఆమె ప్రతిభను గుర్తించి వివిధ టోర్నమెంట్‌లలో ఆమె పాల్గొనేందుకు వీలుగా తానా తరపున ఆమెకు అన్ని విధాలుగా అండగా నిలిచారు. నేడు ఆమె వివిధ పోటీల్లో మెడల్స్‌ను గెలుచుకుని తానాకు మంచి పేరును తీసుకువచ్చింది.

# వివిధ దేశాల్లో ఘనంగా కూటమి విజయోత్సవాలు



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించడంపై అమెరికాలోనూ, ఇతర దేశాల్లోనూ ఉంటున్న ఆ పార్టీ అభిమానులు సంబరాలు చేసుకున్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల అభిమానులు, నాయకులు ఈ సంబరాల్లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తమ మద్దతును తెలియజేశారు. వివిధ దేశాల్లో ఉన్న ఎన్నారైలు ఆంధ్ర రాష్ట్రంవెళ్లి ప్రచార బాధ్యతలు చేపట్టి తమ పార్టీలను విజయపథంవైపు నడిపించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన ఎన్నారై నాయకులను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

**అమెరికాలో...**




ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి వైసీపీని చిత్తుగా ఓడించి శ్రీ నారాచంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా నాలుగో సారి ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో అమెరికాలోని బే ఏరియాకి చెందిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ అభిమానులు, టీడీపీ, జనసేన మరియు భాజపా కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. జూన్ 16 ఆదివారం సాయంకాలం కాలిఫోర్నియా రాష్ట్రంలో ఫ్రీమోంట్ నగరంలోని సెంట్రల్ పార్క్ ఈ సంబరాలకి వేదిక అయ్యింది. ఎన్నారై తెలుగుదేశం అధ్యక్షులు కోమటి జయరాం పర్యవేక్షణలో స్థానిక ఎన్నారై టీడీపీ ప్రముఖులైన కోగంటి వెంకట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఆద్యంతం వైభవంగా జరిగింది. 900 కి పైగా ప్రవాసాంధ్రులు ఈ వేడుకల్లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ బంగారు భవిష్యత్తుని చంద్రబాబు తీర్చిదిద్దగలరన్న ఆకాంక్షని వెలిబుచ్చారు. మహిళలు, చిన్నారులు ఈ సంబరాల్లో పెద్ద ఎత్తున పాల్గొనడం విశేషం. తొలుత ఫ్రీమోంట్‌లోని హాప్కిన్స్ స్కూల్ నుంచి 250కి పైగా కార్లతో ర్యాలీగా సమావేశ స్థలానికి చేరుకున్న తెలుగుదేశం, జనసేన మరియు భాజపా అభిమానులు 4 గంటలకు పైగా వివిధ కార్యక్రమాలు నిర్వహించి చంద్రబాబు అనుభవం మరియు దక్షత, పవన్ కళ్యాణ్ నిబద్ధత, ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వం ఆంధ్రప్రదేశ్ బంగారు భవిష్యత్తుకు అత్యంత అవసరమని నినదించారు. ఎన్నారై తెలుగుదేశం అధ్యక్షులు కోమటిజయరాం, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, భాజపా శాసనసభ్యులు సుజనా చౌదరి మరియు జనసేన శాసనసభ్యురాలు శ్రీమతి లోకం మాధవి ఈ విజయోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి వీడియో కాల్ ద్వారా ప్రసంగించారు. "ఆంధ్రప్రదేశ్ లో విధ్వంసకరమైన ప్రజావ్యతిరేక పాలనను అంతమొందించడంలో టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం కీలకపాత్ర పోషించడం హర్షణీయం. ఈ విజయం అందరిది. రాష్ట్రాభివృద్ధి, యువత భవిష్యత్తు, ప్రజా సంక్షేమమే చంద్రబాబుగారికి ముఖ్యం. రాష్ట్రాభివృద్ధి కోసం ఆయన చేస్తున్న పోరాటంలో ఎన్నారై లు మరింత పాత్రను పోషించుదాం" అని కోమటి జయరాం పిలుపునిచ్చారు. పెమ్మసాని చంద్రశేఖర్ ఇది ఒక చారిత్రాత్మక విజయమని అభివర్ణించారు. ఇంతటి విజయాన్ని ఇచ్చిన తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు యావత్ రాష్ట్ర ప్రజానీకానికి మరియు ఎన్నారైలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. సుజనా చౌదరి మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో ఎన్ఆర్ఐలు కొన్ని నెలల పాటు ఉద్యోగాలు, కుటుంబాల్ని వదిలి రాష్ట్రంలోనే ఉంటూ విజయం కోసం ఎనలేని కృషి చేశారు. వారందరికీ ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం పవన్ కల్యాణ్ గారికి చంద్రబాబు గారికీ ఎన్నారైలు మరింత చేదోడువాదోడుగా ఉంటారని శ్రీమతి లోకం మాధవి ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఛార్లెట్‌లో**

ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి 164 స్థానాలు కైవసం చేసుకుని అత్యద్భుత విజయము సాధించడంతోపాటు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు



చేపట్టిన సందర్భాన్ని పురస్కరించుకుని నార్త్ కరోలినాలో ఛార్లెట్‌లో ఎన్నారై టీడీపి, ఎన్నారై జనసేన, ఎన్నారై బిజెపి నాయకులు ఘనంగా విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. 125 కార్లతో విజయోత్సవ ర్యాలీతోపాటు కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఛార్లెట్‌లోని మేనర్ ఫామ్‌హౌజ్‌లో విజయోత్సవ వేడుకలను పెద్దఎత్తున జరిపారు. ఈ కార్యక్రమానికి దాదాపు 1000మందికిపైగా హాజరయ్యారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన ఎన్నారై నాయకులను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. గుంటూరు ఎంపిగా గెలిచిన డా. చంద్ర పెమ్మసానిని, ఉదయగిరి ఎమ్మెల్యే సురేష్ కాకర్ల, చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్‌కుమార్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రామును పలువురు అభినందిస్తూ ఎన్నారైలుగా ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లి రాష్ట్రానికి సేవలందిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. కాగా ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థుల విజయంకోసం ఛార్లెట్ తదితర ప్రాంతాల నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్ళిన పలువురు తాము ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపుకోసం చేసిన ప్రచార, ఇతర విషయాలను ఈ సందర్భంగా తెలియజేశారు. ఛార్లెట్‌లోనూ ఇతర ప్రాంతాల్లో ఉన్న టీడిపి నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు పలువురు, ఇతరులు ఈ విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### పిట్స్ బర్గ్, ఫిలడెల్ఫియాలలో



కార్లైల్లోని విస్పరింగ్ పైన్స్ కన్వెన్షన్ హాల్ లో సుమారు 1000 మంది కార్యకర్తలు, మద్దతుదారులు, అభిమానులు, సానుభూతిపరులు మరియు ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కాంక్షితులు హాజరై తమ సంతోషాన్ని పంచుకున్నారు. సమీప పెద్ద నగరాలైన పిట్స్ బర్గ్, ఫిలడెల్ఫియా నుండి అభిమానులు తరలి వచ్చారు. గౌరవ అతిథిగా శ్రీ డా. పెమ్మసాని చంద్రశేఖర్, కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి గారు ఇంటర్నెట్ ద్వారా తన అమూల్యమైన సందేశాన్ని వినిపించారు. ప్రవాసాంధ్రులు తమ మాతృ భూమికి సహాయ సహకారాలు అందించవలసిందిగా పిలుపునిచ్చారు. జనసేన ఉపాధ్యక్షుడు నాదెండ్ల మనోహర్ గారు, మాచర్ల ఎంఎల్ఏ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి గారు, జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, తెలుగు దేశం జనరల్ సెక్రటరీ గన్నీ కృష్ణ గారు తమ సందేశాలను పంపారు. కలిసికట్టుగా పనిచేసి ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన చంద్ర బాబు గారికి, పవన్ కళ్యాణ్ గారికి, పురంధేశ్వరి గారికి, లోకేష్ బాబు గారికి శుభాకాంక్షలు తెలిపారు.

### కొలరాడోలో విజయోత్సవం



ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి విజయాన్ని పురస్కరించుకుని అమెరికాలోని కొలరాడోలో ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో విజయోత్సవం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బాటలో నడుస్తుందని, సస్యశ్యామల విశ్వనగరంగా అమరావతి రూపుదిద్దుకుంటుందని, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పలువురు వక్తలు ఆశాభావం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో జరిగిన అరాచక పాలనకు ప్రజలు తమ ఓటుతో చరమగీతం పాడారన్నారు. కక్షలు, కార్పణ్యాల రాజకీయాలకు ఆంధ్రప్రదేశ్‌లో తావులేదని చంద్రబాబుకు ఏకపక్ష విజయం అందించడం ద్వారా ప్రజలు నిరూపించారని చెప్పారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రవాసాంధ్రులు పాల్గొన్నారు.

### చికాగోలో...

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో తెదేపా కూటమి అఖండ విజయం సాధించడంతో చికాగోలోని తెదేపా, జనసేన, భాజపా అభిమానులు పెద్ద సంఖ్యలో గుమికూడి బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఓట్ల లెక్కింపు ఆరంభం నుంచీ కూటమి విజయం దిశగా దూసుకొని పోవడంలో అభిమానుల



ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. స్థానిక మాల్ ఆఫ్ ఇండియాలో జరిగిన ఎలక్షన్స్ వాచ్ పార్టీని చికాగో ఎన్ఆర్ఐ తెదేపా కార్యవర్గం ఆధ్వర్యంలో సీనియర్ నాయకుడు హేమ కానూరు, సిటీ ప్రెసిడెంట్ రవి కాకర, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ పెదమల్లు, సెక్రటరీ వెంకట్ యలమంచిలి, ట్రెజరర్ విజయ్ కొరపాటి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రఘు చిలుకూరి, రీజినల్ కౌన్సిల్ చిరు గల్లా, హను చెరుకూరి, హరీష్ జమ్ముల, కృష్ణ మోహన్ చిలమకూరు తదితరులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు కూడా



భారీగా హాజరై ఆనంద ఉత్సవాల్లో భాగస్వాములయ్యారు.

### అడిలైడ్‌లో...

ఆస్ట్రేలియాలోని అడిలైడ్‌లో ప్రజా కూటమి విజయోత్సవాల పేరిట వేడుకలు నిర్వహించారు. తెదేపా-జనసేన-భాజపా కూటమి విజయం సాధించిన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలతో కూటమి అభిమానులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. సిడ్నీ యువ చిత్రకారిణి కుమారి సుమ గొలగాని చేతితో గీసిన చంద్రబాబు చిత్రపటానికి వేలం నిర్వహించగా.. దీన్ని మెల్‌బోర్న్ వాసి గోగినేని బాబు 35,000 (550%వి%)కు దక్కించుకున్నారు. గత రెండేళ్ల నుంచి అడిలైడ్ నగరంలో తెదేపా అభిమానులు అందించిన సహకారానికి, సమయానికి




దక్షిణ ఆస్ట్రేలియా ప్రెసిడెంట్ నవీన్, నేలవల్లి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

### దుబాయ్‌లో...

ఏపీలో ఎన్డీయే తిరుగులేని విజయం సాధించడంతో దుబాయ్‌లలో తెదేపా ఎన్నారై విభాగం నాయకులు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు. దుబాయ్‌లో మహిళలు, యువత, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తెదేపా ఎన్నారై విభాగం దుబాయ్ బృంద ప్రతినిధులు సునీల్, మోహన్‌మురళీ, ఆత్మూరి శివ, రాధాకృష్ణ



ఉన్నారు.

### ఖతర్‌లో...

ఖతర్‌లో తెదేపా నాయకుల ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెదేపా నాయకులు, అభిమానులు ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున హాజరై, కూటమిని గెలిపించిన ఏపీ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొన్నారు. ప్రజలు గడిచిన 5 ఏళ్లగా నరకం చూశారని, రాక్షస పాలన నుంచి విముక్తి లభించిందని ఈ సందర్భంగా అన్నారు. ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు దేశానికి తలమాణికమని, ఈ ఘన విజయం తెదేపా కార్యకర్తల కఠోర శ్రమ ఫలం, వారి త్యాగాలకు, అధినాయకులు చంద్రబాబు నిరంతర కృషికి, అలుపెరగని పోరాటానికి నిదర్శనమని చెప్పుకొచ్చారు. అల్ ది వెరీ బెస్ట్ నరేంద్రమోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నినాదాలతో గ్రూప్ ఫోటోలతో దిగ్విజయంగా ముగించారు.

### నెదర్లాండ్స్‌లో...



నెదర్లాండ్స్‌లోని ఇందోవెన్ నగరంలో ఎన్డీఏ కూటమి విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ నగరాల నుంచి వచ్చిన టీడీపీ, జన సేన, బీజేపీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొని సందడిగా సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఇంధన శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, గుంటూరు వెస్ట్ ఎంఎల్ఏ మాధవి గల్లా, గుడివాడ ఎంఎల్ఏ వెనిగండ్ల రాము, చింతలపూడి ఎంఎల్ఏ రోషన్ బాబు, టీడీపీ నాన్ రెసిడెంట్స్ ప్రెసిడెంట్ వేమూరి రవికుమార్ జూమ్ కాల్‌లో పాల్గొని శు భాకాంక్షలు తెలియచేసి అందరినీ అభినందించారు.



అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలోని మౌంటెన్ హౌస్‌లో టిడిపి జనసేనా బిజెపి నాయకులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు



అమెరికాలోని అట్లాంటాలో టిడిపి జనసేనా బిజెపి నాయకులు విజయోత్సవ వేడుక



అమెరికాలోని న్యూయర్క్‌లో టిడిపి జనసేనా బిజెపి నాయకులు విజయోత్సవ సంబరాలు



అమెరికాలోని టాంపా లో టిడిపి నాయకుల విజయోత్సవ వేడుక

## స్ఫూర్తిమంతంగా సింగపూర్ తెలుగు సమాజం రక్తదాన కార్యక్రమం

సింగపూర్‌లోని శ్రీ సెంపగ వినాయక దేవాలయ ప్రాంగణం 22 జూన్ 2024న, ఏ 19, సిలోన్ రోడ్ సింగపూర్ తెలుగు సమాజం, శ్రీ సత్యసాయి గ్లోబల్ ఆర్గనైజేషన్ సింగపూర్, శ్రీ సెంపగ వినాయగర్ టెంపుల్, సింగపూర్ సిలోన్ తమిళ్ అసోసియేషన్ మరియు మునీశ్వరన్ కమ్యూనిటీ సర్వీసెస్ సంయుక్తంగా రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగపూర్లోని తెలుగు,తమిళం,కన్నడ,మలయాళం,హిందీ మరియు స్థానిక ప్రజల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. ఈ రక్తదాన శిబిరంలో దాదాపు 120 మంది దాతలు రక్తదానం చేశారు. సింగపూర్ తెలుగు సమాజం అధ్యక్షులు బొమ్మారెడ్డి శ్రీనివాసులు రెడ్డి దాతలను అభినందించారు. రక్తదానం గురించి అందరూ అవగాహన పెంచుకోవాలని కోరారు. అందరూ రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. సింగపూర్ తెలుగు సమాజం ఇలాంటి రక్తదాన శిబిరాలను అనేక సంవత్సరాలుగా నిర్వహిస్తోందన్నారు. అయితే సాటి ఇతర భారతీయ మూలాలు కలిగిన స్థానిక సింగపూర్ భారతీయులతో కలిసి నిర్వహించడం విశేషం. ప్రత్యేకించి కొవిడ్-19 మహమ్మారి సమయంలో 9 సార్లు రక్తదాన శిబిరాలని నిర్వహించి తెలుగు సమాజం రికార్డు సృష్టించింది. రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు పాలెపు మల్లిక్ గుర్తు చేశారు. ఈ శిబిరానికి వైదా మహేష్, రాపేటి జనార్ధన రావు , జ్యోతీశ్వర్ రెడ్డి సమన్వయకర్తలుగా వ్యవహరించారు.దాతలు, పరిశీలకులు, సేవాదళం సభ్యులకు సింగపూర్ తెలుగు సమాజం ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి అనిల్ కుమార్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అందరి సమష్టి కృషితోనే కార్యక్రమం విజయవంతమైనదన్నారు.



## ప్రపంచంలోనే తొలిసారి మిస్ ఏఐగా.. మొరాకో సుందరి



ప్రపంచంలోనే తొలిసారి నిర్వహించిన మిస్ ఏఐ పోటీల్లో మొరాకోకు చెందిన ఇన్‌ఫ్లుయెన్సర్ కెంజాలేలి విజేతగా నిలిచి కిరీటాన్ని అందుకుంది. 1500 మంది కంప్యూటర్ మాడిఫైడ్ మోడళ్లను వెనక్కి నెట్టి తొలి వర్చువల్ అందాల పోటీ విజేతగా నిలిచింది. మానవుల్లా తనకు భావోద్వేగాలు తెలియనప్పటికీ విజయం సాధించినందుకు ఉత్సాహంగా ఉందని కెంజాలేలి పేర్కొన్నది. విజేతగా నిలిచిన ఆమెకు 20 వేల డాలర్ల ప్రైజ్‌మనీ దక్కింది. ఫుడ్, కల్చర్, ట్రావెల్, ఫ్యాషన్, బ్యూటీ వంటివాటిపై వీడియోలు చేస్తుంటుంది. మొరాకో సంస్కృతిని గర్వంగా ప్రదర్శించడమే తన ఆశయమని లేలి తెలిపింది. మహిళా పురోగతి, పర్యావరణాన్ని కాపాడడం, పాజిటివ్ రోబో కల్చర్‌పై అవగాహన పెంచేందుకు ఈ విజయం ద్వారా వచ్చిన పేరును ప్రఖ్యాతు లను ఉపయోగించుకుంటానని వాగ్దానం చేసింది.

# ఘనంగా జరిగిన టాంటెక్స్ సాహిత్యవేదిక కార్యక్రమాలు



డల్లాస్‌లోని ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే "నెలా నెలా తెలుగు వెన్నెల" సాహిత్యకార్యక్రమాలు అందరినీ ఎంతగానో అలరిస్తుంటాయి. సాహిత్యవేదిక ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ద్విశత మాసోత్సవం మరియు వార్షికోత్సవ సాహితీ సదస్సు నాట్య సంగీత సాహిత్య కార్యక్రమాలతో ఆద్యంతం ఆసక్తిగా సాగి రంజింపజేసింది. ప్లేనో నగరంలోని షిరిడీ సాయిబాబా ఆలయ ప్రాంగణ వేదికపై సాగిన కార్యక్రమానికి సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో విచ్చేసి జయప్రదంచేశారు. గత రెండు వందల మాసాలు అప్రతిహత ధారావాహికగా కొనసాగుతూ భాషాప్రేమికుల ఆదరణను పొంది సాహిత్యానురక్తి కలిగిన ఔత్సాహికులకొక ఆత్మీయ వేదికగా వెలుగొందుతున్న తెలుగు వెన్నెల ద్విశత మాసోత్సవం మరియు వార్షికోత్సవ సదస్సు, చిన్నారి సమన్విత మాడ ఆలపించిన "వాతాపిగణపతిమ్ భజేహమ్" మ–ుత్తుస్వామి దీక్షితర్ గణపతి కీర్తనతో ప్రారంభమైంది. టాంటెక్స్ సంస్థ ప్రస్తుత అధ్యక్షులు శ్రీ సతీష్ బండారు అధ్యక్షోపన్యాసం చేయగా సదస్సు సమన్వయ కర్త ,సాహిత్య వేదిక అధ్యక్షులు శ్రీ దయాకర్ మాడా స్వాగతోపన్యాసం చేశారు.తరువాత ఈమధ్య దైవ సాన్నిధ్యం చేరిన ఈనాడు సంస్థల వ్యవస్థాపకులు ,తెలుగు వారి తెలుగు తేజం శ్రీ చెరుకూరి రామోజీ రావు గారికి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.

సాహిత్య విభాగ ప్రారంభంలో ప్రముఖ ప్రవచనకారులు, ఆధ్యాత్మిక ప్రచారకులు తట్టా శ్రీనివాస చక్రవర్తి గారు "ఆధునిక సమాజం పై భగవద్గీత ప్రయోజనం" అన్న అంశం లో భాగంగా ప్రసిద్ధ భగవద్గీత శ్లోకాలను ప్రస్తుతించి నేటి సమాజజీవన ప్రయోజనానికెలా వర్తిస్తాయో వివరించారు. ప్రఖ్యాత హాస్య రచయిత, బహు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కర్త శ్రీ సాయి లక్కరాజు గారు విశిష్ట అతిధి గా "జన హితం–సాహిత్యం" అనే అంశంపై ప్రసంగించి





ఆకట్టుకున్నారు. సభకు విచ్చేసిన విశిష్ట అతిధి ప్రముఖ కూచిపూడి నాట్యగురవులు కళారత్న కే.వి.సత్యనారాయణ గారు సన్మానం పొందిన తరువాత ప్రసంగిస్తూ, సంస్కృతం సకల భారతీయ భాషలకూ మూలమని, తత్సమ తద్భవ పదాలను గుర్తించి వాడకలో ఉపయోగించడం ద్వారా భాషా వ్యాప్తి పరిపుష్టమౌతుందని సందేశమిచ్చారు. ప్రతీమాసం విశేషాదరణ పొందిన "మన తెలుగు సిరిసంపదలు" కార్యక్రమాన్ని ఎప్పటివలే ఊరుమిండి నరసింహారెడ్డి గారు నిర్వహించగా,ప్రశ్న జవాబుల పరంపర సభలో ఉన్నవారందరి భాషాపరిజ్ఞానాన్ని పెంపుచేసింది. ప్రసిద్ధ చలనచిత్ర గేయ, లలిత గేయ రచయిత డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ గారు "లలితగీత వికాసం" అనే అంశం గురించి మాట్లాడుతూ గేయరచనా రీతి, స్వరూప స్వాభావాలు, ప్రస్థాన క్రమం సాధికారికంగా వివరించారు. భావకవితా పరిణామక్రమం, దాని సొబగులు లలిత గేయానికెలా చేకూరాయో విజ్ఞానాత్మకంగా వర్ణించారు. ప్రఖ్యాత సినీ దర్శకులు వి. ఎన్. ఆదిత్య గారు "సినీమాయాజాలం" అన్న విషయం పై ప్రసంగిస్తూ చిత్రరంగంలో ఉండే అనుకూల ప్రతికూల పరిస్థితులు సర్వస్వం కళామతల్లిని నమ్ముకున్న ఔత్సాహికులపై చూపే ప్రభావాన్ని తన అనుభవాల నేపథ్యం ఆధారంగా వివరించారు. ఇక చివరి అంశంగా ముఖ్య అతిధి శ్రీ తనికెళ్ళ భరణి తో ముఖాముఖి కార్యక్రమం పూర్తిస్థాయి రసవత్తరత సాధించింది. నాటకరచనా, నటనా రంగాలలో, రచయిత గా దర్శకునిగా అనేక జీవన సాఫల్యాలను సాధించి, తెలుగు సమాజం పై తనదైన ముద్ర కలిగిఉన్న భరణి గారి జీవితంలోని ప్రతీ మలుపు గురించి ఏ ఒక్కటీ విడువకుండా సభాసదులు సంధించిన ప్రశ్నలకు అడిగిన తడవే తటాలున వెలువడ్డ చమత్కార భరిత సమాధానాలు ఔరా అనిపించినవి. గొప్ప పఠనా విస్తృతి , నాటక చలనచిత్ర రంగాలపై అటు వ్యాపార పరంగానూ ఇటు కళారాధన దృష్టికోణంలోనూ, సమాజ శ్రేయస్సు, చూపే ప్రభావాల పై ఉన్న లోతైన విషయ పరిజ్ఞానం భరణి గారు వారొక్కరే చెప్పగలరన్నంత రీతిలో మాటామంతీ కార్యక్రమాన్ని సమయాన్ని మరచిపోయే విధంగా సాగించారు.

కార్యక్రమానికి ఆర్థికంగా చేయూతనిచ్చిన దాతలకూ మరీముఖ్యంగా తమ సహకారాన్ని అందించిన డాక్టర్ పుదూరు జగదీశ్వరన్ గారికీ ,డాక్టర్ కృష్ణ బాబు చుందూరి గారికీ వాలంటీర్లకూ సంస్థ పాలకమండలి అధ్యక్షులు శ్రీ సురేష్ మండువ గారు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియ చేశారు .సాహితీ ప్రియుల మన్నలను విశేషంగా అందుకొన్న ఈ సదస్సును విజయ వంతం చేసిన ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం ప్రస్తుత అధ్యక్షులు శ్రీ సతీష్ బండారు గారు, పాలక మండలి సభ్యులు మరియు టాంటెక్స్ సాహిత్య వేదిక అధ్యక్షులు శ్రీ దయాకర్ మాడా గారు మరియు టాంటెక్స్ ఎగ్జిక్యూటివ్ కమిటి మరియు పాలకమండలి సభ్యులు అభినందనీయులు.



# ఎన్నారైవిఎ గ్లోబల్ కన్వెన్షన్‌కు మంచి స్పందన

ఎన్నారై వాసవి అసోసియేషన్ 7వ గ్లోబల్ కన్వెన్షన్ సెయింట్ లూయిస్ నగరంలో జూలై 4 నుంచి మూడురోజులపాటు వైభవంగా జరిగింది. అమెరికాస్ సెంటర్ కన్వెన్షన్ కి వేదికగా జరిగిన ఈ కార్యక్రమాల్లో పలువురు ఎన్నారై వాసవీ నాయకులు, కమిటీ సభ్యులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. అమెరికా నలుమూలల నుండి పలువురు వాసవైట్స్ తరలిరావడంతో వేదిక ప్రాంగణం సందడిగా తయారైంది. ఎన్నారై విఎ అధ్యక్షులు శ్రీనివాస రావు పందిరి, కన్వీనర్ ఎల్ ఎన్ రావు చిలకల, కో-కన్వీనర్ వంశి గుంటూరు తదితరులు ఈ వేడుకకు వచ్చినవారికి చక్కని ఆతిథ్యంతో కూడిన ఏర్పాట్లు చేశారు. వ్యాఖ్యాతలు వర్షిణి మరియు సమీరా బాంక్వెట్ డిన్నర్ కార్యక్రమానికి అందరికీ స్వాగతం పలికారు. వాసవి మాత జీవిత వృత్తాంతాన్ని ప్రతిబింభిస్తూ ప్రదర్శించిన దృశ్య కావ్యం అందరినీ విపరీతంగా ఆకట్టుకుంది. వివిధ రంగాలలో సేవలందిస్తున్న








పలువురు వాసవైట్స్‌కి అవార్డులు అందించారు. సినీ నటి లయ, బిగ్ బాస్ రన్నరప్ అమర్ చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు. శివపార్వతుల కళ్యాణం, వివిధ చర్చాగోష్టులు, ప్రముఖులకు సన్మానాలు వంటివి జరిగాయి. వివిధ బ్రేకౌట్ రూమ్స్ లో బ్యూటీ పాజెంట్ మరియు పాటల పోటీల ఫైనల్స్ ఒక పక్క నిర్వహిస్తుండగానే, మరో పక్క మహిళల కోసం ప్రత్యేక సరదా పోటీలు, బహుమతులు, మాట్రిమోనీ, రియల్ ఎస్టేట్ సదస్సు, యూత్ ఎంట్రప్రెన్యూర్ సెషన్స్ నిర్వహించారు. అలాగే గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఇక సాయంత్రం మెయిన్ స్టేజీపై సాంస్కృతిక కార్యక్రమాలు ఆహ్వానితులను అలరించాయి. హ్యూస్టన్, డల్లాస్, మేరీల్యాండ్, అట్లాంటా, న్యూ జెర్సీ, ఫీనిక్స్ చాప్టర్స్ నుంచి పోటాపోటీగా ప్రదర్శించిన నృత్యాలు, ఫ్యాషన్ వాక్, థీమ్ డాన్స్ వేటికవే సాటి అనేలా ఉన్నాయి. హైలైట్‌గా ఇళయరాజా సంగీత విభావరి నిలిచింది. శ్రీశ్రీ రవిశంకర్ సందేశం, త్రియరీ బ్యాండ్ సంగీత కచేరీ వంటివి అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కన్వెన్షన్‌ను విజయవంతం చేసిన వారందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేశారు.



---

# ఉల్లాసంగా సాగిన సిఎఎ వనభోజనాలు

చికాగో ఆంధ్ర సంఘం (సిఎఎ) వార్షిక వనభోజనాల కార్యక్రమం వైభవంగా జరిగింది. బస్సీ ఉడ్స్ తోటలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా సంప్రదాయ అరిటాకులో వడ్డించిన భోజనాలు, అన్ని వయసుల వారినీ ఆకట్టుకునేలా జరిగిన ఆట పాటలు, పోటీలు హాజరైన వారందరినీ ఆద్యంతం అలరించేలా సాగింది. సంస్థ 2024 అధ్యక్షురాలు శ్వేత కొత్తపల్లి, మరియు చైర్మన్ శ్రీనివాస్ పెదమల్లు గారి ఆధ్వర్యంలో, ఉపాధ్యక్షులు శ్రీకృష్ణ మతుకుమల్లి గారి సహకారంతో జరిగిన ఈ కార్యక్రమానికి 1000 మందికి పైగా చికాగో వాసులు విచ్చేసారు. ఈ కార్యక్రమానికి టీవీ మరియు సినీ కళాకారులు ఉదయ్ భాస్కర్ గారు ముఖ్య అతిథిగా విచ్చేసారు. సీనియర్లను అలరించేందుకు వైకుంఠ పాళి, అష్టాచెమ్మా వంటి ఆటలను రాధిక గరిమెళ్ళ, హరిణి మేడ, మల్లీశ్వరి పెదమల్లు, మాధురి యేటిగడ్డ నిర్వహించారు. పిల్లలకు కో కో, కబడ్డీ,టగ్ ఆఫ్ వార్, ఫాదర్స్ డే వర్క్ షాప్ వంటి అనేక ఆటలు ఏర్పాటు చేయటంతో పిల్లలు మొబైల్స్ కు దూరంగా ఉత్సాహంగా ఆటలతో అలరింపడటం విశేషం. ప్లే స్టేషన్‌ను గీతిక ఐనపూడి, ఆశ్రిత్ కొత్తపల్లి, ఆద్య బెస్త, ఆరాధ్య బెస్త, శ్వేతకి బొజ్జ, కళ్యాణ్ కొత్తపల్లి, రేయాంష్ వేముల, విష్ణు హాసిని, విష్ణు తేజ మున్నగు యూత్ వలంటీర్లు నిర్వహించారు. నరేష్ చింతమాని ఆధ్వర్యంలో, స్థానిక ఇండియన్ రెస్టారెంట్ %ఛీఖ్‌బ ఛీఖ్‌బ% వారు అందించిన రుచికరమైన భోజనం - కమ్మటి గుమ్మడికాయ పులుసు, రుచికరమైన కూరలు, పసందైన బిర్యానీ వంటి వంటకాలను ఆహూతులందరికీ అరిటి ఆకుల్లో కొసరి కొసరి వడ్డించారు. పిల్లలకోసం పిజ్జా ట్విస్ట్ రెస్టారెంట్ వారు పిజ్జాలు అందజేసారు. గ్రిల్డ్ చికెన్, మొక్కజొన్న, చల్లటి పుచ్చకాయ, వేడి వేడి పకోడీలు, టీ తో పాటు యోగి, ఐస్ క్రీమ్ వారి ఐస్ క్రీమ్ లను సాయంత్రం పిల్లలు, పెద్దలు పలహారం గా ఆస్వాదించారు. సతీశ్ పసుపులేటి, నరసింహ రెడ్డి ఒగ్గు, రాజు బొజ్జ, కాశి ఆళ్ళ, మల్లిక్ గోలి, సురేశ్ ఐనపూడి, సునీల్ ఆకులూరి, ధీరజ్ ఐనపూడి, తన్విక్ అండే, సుయాన్స్, మృత్యుంజయరావు గొంటు మున్నగు వారు సహకారాన్ని అందించారు. ఈ వేడుకల్లో కృష్ణ జాస్తి గారు ఏర్పాటు చేసిన అందమైన ఫోటో బూత్ వద్ద పెద్దలు, పిల్లలు చక్కని ఫోటోలు తీయించుకున్నారు. వేడుకను విజయవంతం చేయడానికి సహకరించిన స్పాన్సర్ల ను, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు సవిత మునగ, అనూష బెస్త, శైలజ సప్ప, శ్రీ స్మిత నందూరి, లక్ష్మి నాగ్ సూరిభొట్ల, హేమంత్ తలపనేని, గీతిక మండల, మురళీ రెడ్డివారి, పద్మారావు అప్పలనేని, నరసింహారావు వీరపనేని, ప్రభాకర్ మల్లంపల్లి, శ్రీనివాస్ పద్యాల, గిరి రావు కొత్తమాసు, మనస్వి తూము, కావ్య శ్రీ చల్లబీ ట్రస్టీలు అందరికీ సంఘ అధ్యక్షురాలు శ్వేత కొత్తపల్లి ధన్యవాదాలు తెలియచేసారు.



# టీ20 ప్రపంచకప్ మనదే...

## ఫైనల్‌లో విజయకేతనం ఎగురవేసిన భారత జట్టు




దశాబ్ద కాలంగా నెలకొన్న ట్రోఫీ కరువుకు తెరదించుతూ సగర్వంగా టీ 20 ప్రపంచ కప్‌ను భారత జట్టు గెలుచుకుంది. దక్షిణాఫ్రికాతో జరిగిన ఉత్కంఠ ఫైనల్ మ్యాచ్‌లో 7 పరుగుల తేడాతో ఓడించి టీ20 ప్రపంచ కప్‌ను భారత్ కైవసం చేసుకుంది. టోర్నమెంట్‌లో అజేయంగా నిలిచి టైటిల్ కైవసం చేసుకున్న జట్టుగా టీమిండియా రికార్డు క్రియేట్ చేసింది. అమెరికాలో జరిగిన టి20 వరల్డ్ కప్‌లో భారత టీమ్ వీరవిహారం చేయడంతోపాటు సత్తాను ప్రదర్శించి క్రికెట్ లో ఉన్న మజాను అమెరికాలోని అభిమానులకు అందించి కప్‌ను చేజిక్కించుకుంది. రోహిత్ శర్మ సారథ్యంలో టీమిండియా ఈ టోర్నీని కైవసం చేసుకోవడంతో సర్వత్రా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఉత్కంఠభరితంగా సాగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఘనవిజయం సాధించింది. 7 పరుగుల తేడాతో భారత్ విజయాన్ని సాధించి విశ్వవిజేతగా మారింది. ఎట్టకేలకు భారత క్రికెట్ అభిమానుల కల నెరవేరింది. భారత బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేసి విజయతీరాలకు చేర్చారు. భారత జట్టు పోరాటం చేసివిజయ కిరీటాన్ని సంపాదించడంతో సంబరాలు మొదలయ్యాయి. బార్బడోస్ గడ్డపై రోహిత్ సేన జెండా పాతింది. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. 17 ఏళ్ల తర్వాత టీ20 ప్రపంచకప్‌లో భారత్ ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించింది. చివరి ఓవర్ చివరి బంతి వరకు ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో 140 కోట్ల మంది భారతీయులు కలలుగన్న దాన్ని టీమిండియా సాధించింది. 2007లో ఎంఎస్ ధోని సారథ్యంలో భారత జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. భారతదేశం ప్రపంచ ఛాంపియన్‌గా మారిన వెంటనే, భారతదేశంలోని ఆకాశం బాణసంచాతో రంగురంగులమైంది. భారత్ నిర్దేశించిన 177 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసింది. టీమిండియా బౌలర్లు కట్టుదిట్టమైన బౌలింగ్ చేయడంతో సౌతాఫ్రికా లక్ష్య ఛేదనలో విఫలమైంది. హెన్రిచ్ క్లాసెన్ (52) మెరుపు ఇన్నింగ్స్‌తో భయపెట్టినా, బుమ్రా, హార్దిక్ పాండ్యా మ్యాచ్‌ను మలుపు తిప్పారు. చివరి ఓవర్లో పాండ్యా రెండు వికెట్లు తీసి భారత్‌కు 7 పరుగుల విజయాన్ని అందించాడు. హార్దిక్ పాండ్యా వేసిన చివరి ఓవర్‌లోని మొదటి బంతికి డేవిడ్ మిల్లర్ ఆకర్షణీయమైన క్యాచ్‌ను సూర్యకుమార్ యాదవ్ తీసుకోవడం భారత్ విజయతీరాలకు చేరినట్లైంది. ఇది బహుశా క్రికెట్ చరిత్రలో అత్యంత కష్టతరమైన క్యాచ్. వైస్ కెప్టెన్ హార్దిక్ చివరి ఓవర్‌లో 16 పరుగులు చేయాల్సి ఉండగా అద్భుతంగా బౌలింగ్ చేసి భారత్‌కు విజయాన్ని అందించాడు.

గతంలో 8 టీ20 ప్రపంచకప్‌లు జరిగాయి. కానీ వీటన్నింటిలోకెల్లా అత్యంత ప్రత్యేకమైన, విభిన్నమైన ప్రపంచకప్‌గా ప్రస్తుత టోర్నీని నిలిచింది. తొలిసారి 20 జట్లు ఆడటం, అమెరికా ఆతిథ్యం, మందకొడి పిచ్‌లు, అఫ్గానిస్థాన్ సంచలన ప్రదర్శన, దక్షిణాఫ్రికా స్ఫూర్తిదాయక ప్రయాణం.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో విశేషాలున్నాయి. రికార్డు సంఖ్యలో..: టీ20 ప్రపంచకప్ చరిత్రలో తొలిసారి 20 జట్లతో జరిగిన టోర్నీ ఇదే. దీంతో చిన్న దేశాలకూ పెద్ద జట్లతో తలపడే అవకాశం వచ్చింది. అయితే కూనలు ఉత్తమ ప్రదర్శనతో టోర్నీని రసవత్తరంగా మార్చాయి. బౌలింగ్ అనుకూల పరిస్థితుల్లో పెద్ద జట్లకు ఇవి సవాలు విసిరాయి. పాపువా న్యూ గినీపై వెస్టిండీస్, స్కాట్లాండ్‌పై ఆస్ట్రేలియా, ఐర్లాండ్‌పై పాకిస్థాన్.. నెదర్లాండ్స్, నేపాల్‌పై దక్షిణాఫ్రికా చెమటోడ్చి గెలిచాయి. నేపాల్‌పై సఫారీ జట్టు ఒక్క పరుగు తేడాతో గట్టెక్కింది. సఫారీలు తొలిసారి: ఐసీసీ టోర్నీలంటే చాలు దక్షిణాఫ్రికాను దురదృష్టం వెంటాడుతుందనే అభిప్రాయాలుండేవి. ఈ టోర్నీకి ముందు ఆ జట్టు ఒక్కసారి కూడా సెమీస్ దాటకపోవడమే అందుకు కారణం. టీ20 ప్రపంచకప్‌ల్లో చూసుకుంటే 2009, 2014లో ఆ జట్టు సెమీస్‌లోనే నిష్క్రమించింది. మిగతా టోర్నీల్లో రెండో రౌండ్‌లోనే ఇంటి ముఖం పట్టింది. కానీ ఈ సారి సఫారీ జట్టు ఆ ముద్ర చెరిపేసుకుంది. టోర్నీలో తీవ్ర ఒత్తిడి సమయాల్లో పట్టుదలతో నిలిచిన ఆ జట్టు మొట్టమొదటి సారి ఓ ప్రపంచకప్ ఫైనల్లో అడుగుపెట్టింది. తుదిపోరులోనూ పోరాడి ఓడింది. డికాక్, మిల్లర్, క్లాసెన్, స్టబ్స్ బ్యాట్‌తో.. నోకియా, రబాడ, షంసి, మహరాజ్ బంతితో మెరిశారు. మరోవైపు పెద్ద జట్లకూ ఈ టోర్నీలో గట్టిషాక్‌లే తగిలాయి. గత రెండు ప్రపంచకప్‌ల్లోనూ కనీసం సెమీస్ చేరిన న్యూజిలాండ్, పాకిస్థాన్ ఈ సారి గ్రూప్ దశలోనే వెళ్లిపోయాయి.

## ప్రధాని మోదీని కలిసిన విశ్వ విజేతలు



విశ్వ విజేత టీమిండియా ప్రధాని నరేంద్ర మోదీని కలిసింది. ఈ సందర్భంగా మోదీ భారత బృందాన్ని అభినందించారు. పీఎం మోదీ భారత క్రికెటర్లకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. మోదీ అరగంట పాటు క్రికెటర్లు, సహాయ సిబ్బంది ముచ్చటించారు.

**వాంఖడే స్టేడియంలో మిన్నంటిన సంబురాలు**

టీ20 ప్రపంచకప్ 2024 ట్రోఫీతో భారత్ కి చేరుకున్న టీమిండియా ఆటగాళ్లను ముంబైలోని వాంఖడే స్టేడియంలో సన్మానించేందుకు బీసీసీఐ ఘనంగా ఏర్పాట్లు చేసింది. మెరైన్ డ్రైవ్ ప్రాంతంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం టీమిండియా ఆటగాళ్లు వాంఖడే మైదానానికి చేరుకోగానే హర్షధ్వానాలతో స్టేడియం మార్మోగింది. ఆటగాళ్లు జాతీయ జెండాలు చేతబూని స్టేడియమంతా కలియతిరిగారు. బాలీవుడ్ పాటలకు స్టెప్పులు వేసి అభిమానుల్లో జోష్ నింపారు. అనంతరం వాంఖడే స్టేడియంలో భారత ఆటగాళ్లు ప్రపంచకప్ ఆనందాన్ని అభిమానులతో పంచుకున్నారు. ట్రోఫీ గెలుపులో కీలకపాత్ర పోషించిన హార్దిక్ పాండ్యాకు రోహిత్ శర్మ, రాహుల్ ద్రవిడ్, పేసర్ బుమ్రా అభినందనలు తెలిపారు. ఆ తర్వాత బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జై షా, ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా రూ.125 కోట్ల ప్రైజ్ మనీ చెక్కును టీమిండియా క్రికెటర్లకు అందించారు. వాంఖడే స్టేడియంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అభిమానులకు ఉచిత ప్రవేశం కల్పించారు. దీంతో స్టేడియంలోని స్టాండ్స్ అన్నీ ఫ్యాన్స్‌తో కిక్కిరిసిపోయాయి.

# భారతీయుడు 2 రిలీజ్...



కమల్ హాసన్- శంకర్ కాంబోలో వస్తోన్న మోస్ట్ అవేటెడ్ చిత్రం ఇండియన్-2. గతంలో సూపర్ హిట్‌గా నిలిచిన భారతీయుడు మూవీకి సీక్వెల్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ నెల 12న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేస్తున్నారు. 28 ఏళ్ల కిందట భారతీయుడు వచ్చినప్పుడు నేను గానీ, శంకర్ గానీ అంత పెద్ద హిట్ అవుతుందని అనుకోలేదు. కానీ ఆ చిత్రం నమ్మశక్యం కాని రీతిలో సక్సెస్ సాధించింది. అప్పట్లో ఎంతో బడ్జెట్ పెట్టి తీసిన సినిమా అది... కలెక్షన్లు వస్తాయా? అని సందేహాలు వ్యక్తమయ్యాయి. కానీ అందరి అనుమానాలను భారతీయుడు పటాపంచలు చేసింది. ఇప్పుడు భారతీయుడు 2 మీ ముందుకు వస్తోంది. దానిని కూడా ఆదరిస్తారని నమ్ముతున్నాను.

'నా కెరీర్‌లో 'భారతీయుడు 2' కోసమే ఎక్కువ శ్రమించా. ఈ సినిమా కోసం ఆరేళ్లపాటు ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాం. కొవిడ్/లాక్‌డౌన్, సెట్స్‌లో ప్రమాదం, అనారోగ్యం కారణంగా కొందరు నటులు మరణించడం.. ఇలా ఊహించని ఘటనలు చోటుచేసుకున్నాయి. సేనాపతి క్యారెక్టర్‌కు సంబంధించి వేసుకునే దుస్తులు నుంచి వాడే పెన్ను వరకు అన్నింటిలోనూ దర్శకుడు శంకర్ జాగ్రత్త తీసుకున్నారు" అని కమల్ తెలిపారు. అలాగే 'తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. 52 ఏళ్ల క్రితం నేను మొదటిసారిగా ఓ టెక్నీషియన్ గా హైదరాబాద్ వచ్చాను. అప్పటి నుంచి ఇప్పటివరకు నన్ను ఆదరించిన తెలుగు ప్రేక్షకులకు నా ధన్యవాదాలు తెలుపుతున్నాను. అధునాతన టెక్నాలజీ సాయంతో దివంగత నటులు నెడుముడి వేణు, వివేక్‌ల రూపాలను ఈ సీక్వెల్‌లో చూపించనున్నారు. 3:04 గంటల రన్‌టైమ్‌తో . మరో ఆరు నెలల్లో పార్ట్ 3ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమాను లైకా ప్రొడక్షన్స్, రెడ్ జెయింట్ మూవీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. సిద్ధార్థ్, రకుల్ ప్రీత్ సింగ్, బాబీ సింహా ముఖ్య పాత్రలు పోషించారు. జూలై 12, 2024న ఈ సినిమా రిలీజ్ కాబోతుంది.



# రవితేజ" మిస్టర్ బచ్చన్" నుండి కొత్త సాంగ్

రవితేజ కథానాయకుడిగా హరీష్‌శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం మిస్టర్ బచ్చన్. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. జగపతిబాబు, సచిన్ ఖేడేకర్ తదితరులు నటిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. ఈ సినిమాలోని తొలి గీతాన్ని విడుదల చేశారు. మిక్కీ జే మేయర్ స్వరపరచిన ఈ పాటను సాహితీ రచించారు. చిట్టిగువ్వ పిట్టలాంటి చక్కనమ్మా..బొట్టు పెట్టి పట్టుచీర కట్టుకోమ్మ జట్టుకట్టి చుట్టమల్లె చుట్టుకోమ్మా అంటూ చక్కటి భావాలతో ఈ పాట సాగింది. కశ్మీర్ నేపథ్యంలో చిత్రీకరించిన విజువల్స్ ఆకట్టుకున్నాయి. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తనదైన శైలి వినోదంతో దర్శకుడు హరీష్‌శంకర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: అయనంక బోస్, రచన-దర్శకత్వం: హరీష్ శంకర్.

# కల్కి వసూళ్లు

ఇండియన్ ఎపిక్ సైంటిఫిక్ ఫిక్షన్ మూవీ కల్కి 2898 ఎడి ప్రపంచవ్యాప్తంగా సంచలన రేపుతున్నది. మూవీ వరల్డ్ వైడ్ గా భారీ వసూళ్లతో దూసుకెళ్తుంది. ప్రేక్షకులు సినిమాకి బ్రహ్మరథం పడుతున్నారు. ఇండియన్ ఫస్ట్ ఫ్యూచరిస్టిక్ మూవీగా మైథాలజీ బేస్ చేసుకొని చేసిన మూవీ కావడంతో అందరిని ఈ చిత్రం ఆకట్టుకుంటుంది. పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరు కల్కి సినిమాని ఒకటికి రెండు సార్లు చూడటానికి ఆసక్తి చూపిస్తున్నారు. నార్త్ అమెరికా, హిందీ స్టేట్స్ లో ఇప్పటికే కల్కి మూవీ బ్రేక్ ఈవెన్ క్రాస్ చేసి భారీ లాభాల దిశగా దూసుకుపోతోంది. ప్రభాస్, నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో రూపొందిన ఈ సినిమా సంచలనాలను రేపుతున్నది. కల్కి సినిమా తొలివారం అంటే 8 రోజుల్లో 415 రూపాయల కలెక్షన్లను నమోదు చేసింది. ఈ సినిమా 9వ రోజు 17 కోట్ల రూపాయలు వసూలు చేసింది. దాంతో ఈ సినిమా ఇండియాలోనే అన్ని భాషల్లో కలిపి 432 కోట్ల రూపాయలు వసూలు చేసింది. అంతేకాకుండా విడుదలైన ప్రతీచోట బ్రేక్ ఈవెన్‌కు చేరువైంది. ఇక ఓవర్సీస్ మార్కెట్‌లో కల్కి చిత్రం తన కలెక్షన్ల ప్రవాహాన్ని ఘనంగా సాగిస్తున్నది. ఈ చిత్రం నార్త్ అమెరికాలో 15 మిలియన్ల వసూలు చేయగా.. ప్రపంచవ్యాప్తంగా మరో 10 మిలియన్ డాలర్లతో దూసుకుపోతున్నది. ఈ చిత్రం ఓవర్సీస్‌లో 25 మిలియన్ డాలర్లు అంటే ఇండియన్ కరెన్సీలో 200 కోట్ల రూపాయలు వసూలు చేసింది.

కల్కి 2898ఏడీ మూవీ వరల్డ్ వైడ్ గా భారీ వసూళ్లతో దూసుకెళ్తుంది. ప్రేక్షకులు సినిమాకి బ్రహ్మరథం పడుతున్నారు. ఇండియన్ ఫస్ట్ ఫ్యూచరిస్టిక్ మూవీగా మైథాలజీ బేస్ చేసుకొని చేసిన మూవీ కావడంతో అందరిని ఈ చిత్రం ఆకట్టుకుంటుంది. పిల్లల నుంచి పెద్దల వరకు



ప్రతి ఒక్కరు కల్కి సినిమాని ఒకటికి రెండు సార్లు చూడటానికి ఆసక్తి చూపిస్తున్నారు. నార్త్ అమెరికా, హిందీ స్టేట్స్ లో ఇప్పటికే కల్కి మూవీ బ్రేక్ ఈవెన్ క్రాస్ చేసి భారీ లాభాల దిశగా దూసుకుపోతోంది.

# ‘దేవర’ బిజినెస్ హిట్టయినట్లేనా?

ఆర్ఆర్ఆర్ లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత యంగ్ టైగర్ ఎన్టీఆర్ నుంచి రాబోతున్న సినిమా దేవర. రెండేళ్ల గ్యాప్ తీసుకొని దేవర సినిమాతో తారక్ సోలోగా పాన్ ఇండియా లెవల్ లో తనని తాను ప్రూవ్ చేసుకోవడానికి రెడీ అయ్యాడు. ఈ మూవీ షూటింగ్ ఫైనల్ స్టేజ్ లో ఉంది. సెప్టెంబర్ 27న మూవీ వరల్డ్ వైడ్ గా థియేటర్స్ లోకి రాబోతోంది. ఈ చిత్రంతో జాన్వీ కపూర్ టాలీవుడ్ లోకి అడుగుపెడుతోంది. కొరటాల శివ చివరిగా ఆచార్య మూవీతో డిజాస్టర్ అందుకున్నారు. టాలీవుడ్ లో బిగ్గెస్ట్ డిజాస్టర్ మూవీగా ఈ సినిమా నిలిచింది. దీంతో కొరటాల ఇమేజ్ కూడా డ్యామేజ్ అయ్యింది. వరుసగా నాలుగు బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్న తర్వాత కూడా ఆచార్య దెబ్బ కొరటాలపై గట్టిగా పడింది. అయితే జూనియర్ ఎన్టీఆర్ కొరటాల శివపై నమ్మకం ఉంచాడు. స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో ‘యంగ్ టైగర్ ఎన్టీఆర్’ హీరోగా రాబోతున్న పాన్ ఇండియా సినిమా ‘దేవర పార్ట్ 1’. ఇప్పటికే ఈ సినిమా డిజిటల్ రైట్స్ ని నెట్ ఫ్లిక్స్ భారీ ధర చెల్లించి సొంతం చేసుకుందని.. అలాగే ఆడియో రైట్స్ ని టి-సిరీస్, శాటిలైట్ రైట్స్ ను ‘స్టార్ మా’ సొంతం చేసుకుందని తెలుస్తోంది. థియేట్రికల్ బిజినెస్ పరంగా చూసుకుంటే తెలుగు రాష్ట్రాల్లో 110 కోట్ల వాల్యూ రైట్స్ సోల్డ్ అయినట్లు వార్తలు వస్తున్నాయి. ఓవర్సీస్ లో 27 కోట్లకి రిలీజ్ రైట్స్ డీల్ జరిగిందంట. నాన్ తెలుగు లాంగ్వేజ్ పై 70 కోట్ల వ్యాపారం అయినట్లు సమాచారం. ఓవరాల్ గా 207 కోట్ల థియాట్రికల్ బిజినెస్ దేవర మూవీపైన జరిగింది. నాన్ థియేట్రికల్ఈ ప్లస్ థియేట్రికల్ బిజినెస్ లెక్కన చూసుకుంటే టేబుల్ ప్రాఫిట్ తోనే నిర్మాతలు దేవర చిత్రాన్ని థియేటర్స్ లోకి తీసుకొస్తున్నారని చెబుతున్నారు. పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంటే కచ్చితంగా సినిమా సాలిడ్ లాభాలు తెచ్చి పెట్టే ఛాన్స్ ఉందని అంచనా వేస్తున్నారు.








# ‘గేమ్ ఛేంజర్’

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ ‘గేమ్ ఛేంజర్’ ఎప్పుడెప్పుడు రిలీజ్ అవుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాను స్టార్ డైరెక్టర్ శంకర్ తెరకెక్కిస్తుండటంతో ఈ మూవీపై అంచనాలు నెక్స్ట్ లెవెల్ లో ఏర్పడ్డాయి. రామ్ చరణ్ ఆర్ఆర్ఆర్ సినిమాతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఒకప్పుడు విమర్శించిన వారే ఇప్పుడు రామ్ చరణ్ గొప్ప యాక్టర్ అని ప్రశంసించే స్థాయిని అందుకున్నాడు. రంగస్థలం ధృవ, ఆర్ఆర్ఆర్ సినిమాలు రామ్ చరణ్ లో పూర్తి స్థాయి యాక్టర్ ని బయటకి తీసుకొచ్చాయి. ఈ మూడు సినిమాలు మూడు వేరియేషన్స్ లో రామ్ చరణ్ పెర్ఫార్మెన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకులకి కనెక్ట్ అయ్యింది. ఇప్పుడు గేమ్ ఛేంజర్ ఎలా చూపిస్తుందో చూడాలి. దీనిపై డైరెక్టర్ శంకర్ ఓ సాలిడ్ అప్డేట్ ఇచ్చారు. రామ్ చరణ్ పోర్షన్ కు సంబంధించిన షూటింగ్ ముగిసిందని.. ఇంకో 10-15 రోజుల షూటింగ్ బ్యాలెన్స్ ఉందని.. అది పూర్తవ్వగానే, ఎడిటింగ్ వర్క్ పూర్తి చేసుకుని సినిమా రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేస్తామని ఆయన వెల్లడించారు. ఎప్పటి నుంచో స్ట్రైట్ తెలుగు సినిమా చేయాలని అనుకుంటున్న అని, గేమ్ చేంజర్ తో ఇప్పుడు అది సాధ్యం అయ్యిందని శంకర్ తెలిపారు. రామ్ చరణ్ లో ఎక్స్ లెంట్ స్క్రీన్ ప్రెజెన్స్ ఉందని, అతనిలో ఒక కంట్రోలింగ్ పవర్ ఉంటుందని, అది ఎప్పుడు బయటకొస్తుందా అనే క్యూరియాసిటీ ఉండేదని శంకర్ ప్రశంసలు కురిపించారు. ఇక ‘గేమ్ ఛేంజర్’ మూవీలో అందాల భామ కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తోండగా ఈ సినిమాలో అంజలి, శ్రీకాంత్, ఎస్.జె.సూర్య తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు, శిరీష్ లు ప్రొడ్యూస్ చేస్తున్నారు.

# "ఉషా పరిణయం" వస్తోంది...



టాలీవుడ్ లో ఫ్యామిలీ ఎంటర్టైనర్ చిత్రాలతో ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు కె.విజయ్ భాస్కర్. ఆయన చేసిన సినిమాలు ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో మంచి విజయాలను అందుకున్నాయి. ఆయన తెరకెక్కించిన నువ్వే కావాలి, మన్మథుడు, మల్లీశ్వరి వంటి ఫ్యామిలీ ఎంటర్టైనర్స్ బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ హిట్లుగా నిలిచాయి. ఇక ఆయన డైరెక్ట్ చేస్తున్న తాజా చిత్రం "ఉషా పరిణయం" ఇప్పటికే షూటింగ్ పనులు ముగించుకుంది. విజయ్ భాస్కర్ క్రాఫ్ట్ ప్రొడక్షన్ హౌజ్ ప్రొడ్యూస్ చేస్తున్న ఈ సినిమాలో విజయ్ భాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నాడు. విజయ్ భాస్కర్ చాలా ఏండ్ల తర్వాత మళ్లీ ఓ సరికొత్త ఫీల్‌గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో రాబోతున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ సినిమాలో శ్రీకమల్‌తో పాటు తాన్వీ ఆకాంక్ష, సూర్య, అలీ, వెన్నెలకిషోర్, శివాజీరాజా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాలో దర్శకత్వంతో పాటు నిర్మాణ బాధ్యతల్ని కూడా విజయ్ భాస్కర్ చేపడుతున్నారు.


ఉషా పరిణయం చిత్రానికి "లవ్ ఈజ్ బ్యూటిఫుల్" అనేది ట్యాగ్ లైన్ గా పెట్టారు. ఇక ఈ సినిమాను అన్ని ఎమోషన్స్ కలిగిని లవ్ స్టోరీగా చిత్ర యూనిట్ రూపొందించింది.

# WHY GACHIBOWLI?

ASBL LOFT

STARTING AT
₹1.86 Cr

## Hyd property market sees 11% increase in demand as per 2023 data








Growing IT hub in Gachibowli fuels employment growth, driving demand for residential housing.

## Property rates in Gachibowli show a significant rise recently, good for resale and rental opportunities






080 471 09111

https://asbl.in/loft TS RERA: P02400006761

నమస్తే NRI .నెట్
RNI APTEL/ 2010 / 34498
The Global Digital Telugu News Paper for NRI's

# 'CHERRY-ON-THE-TOP'

## AMENITIES

EVERYTHING AT YOUR DOORSTEP FOR MAXIMUM CONVENIENCE



ASBL LOFT



### Co-Working Spaces

For an effortless WFH experience so that you never lack productivity again



### Guest Experience

Grand arrival in the luxurious lobby, spacious banquet hall and exceptional guest rooms



### Practical Amenities

To make daily chores easier, we have a supermarket, salon, ATM, locker facilities and many more such amenities



◀ Scan for Website

080 471 09111

https://asbl.in/loft

TS RERA: P02400006761